

2 లో..

# భవిష్యత్‌కు దారి చూపెట్టేవి గ్రంథాలయాలు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**


సూర్యాపేట టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 21, నవంబర్ 2025 16 పేజీలు





2 లో..

భారత ఆహార సంస్థ డిజిటల్ కార్యాలయం ప్రారంభించిన

# కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి

**నల్గొండ టౌన్ నవంబర్ 20, ప్రభాతవార్త:** ఆహార భద్రతలో భాగంగా దేశంలోని 80 కోట్ల మంది పేద ప్రజలకు ప్రతినెల 5 కిలోల ఉచిత బియ్యాన్ని ఇస్తున్నట్లు కేంద్ర ఆహార, పౌరసర ఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. గురువారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన భారత ఆహార సంస్థ డివిజనల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. కోవిడ్ మహా విపత్తులో ఏ ఒక్కరూ ఆకలితో చనిపోకూడదన్న ఉద్దేశంతో ఆహార భద్రత కింద పేదలందరికి 5 కిలోల చొప్పున 80 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నామని ,ఇది 2030 వరకు ఇది కొనసాగించాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించినట్లు తెలిపారు.

ప్రపంచంలో ఏ దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పేదలకు ప్రతినెల 5 కిలోల బియ్యం ఇవ్వటం లేదని అన్నారు. ఆస్ట్రేలియా, జర్మనీ యూరోపియన్ దేశాలలో సైతం ఇలాంటి పద్ధతి లేదని, భారత ప్రజా పంపిణీ వ్యవస్థను చూసి ఇతర దేశాలు ఆశ్చర్యపోతున్నాయని, ప్రపంచంలోనే భారత ఆహార భద్రత పథకం మోడల్ గా తీసుకురావడం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రపంచ బ్యాంకు సైతం ఇటీవల నివేదికలో భారత దేశంలో అత్యంత ఎక్కువ మందికి ఆహార భద్రత కింద ఉచిత ఆహారం పంపిణీ చేస్తున్న విషయాన్ని పేర్కొన్నట్లు వెల్లడించారు.



2 లో..

## సముదాయ సమావేశాలకు.. సమాయత్తం

**సంవత్సరంలో ఏడు సమావేశాల నిర్వహణ**

**ఈనెల 21 నుంచి 25 వరకు నిర్వహణ**

**నిధులు విడుదల చేసిన ప్రభుత్వం**

**సమావేశ హాజరు వివరాలు యాప్‌లో నమోదు**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 214 సముదాయాలు**

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో వినూత్న సంస్కరణలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ విద్యారంగ పటిష్టతపై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వము ప్రత్యేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతుంది. సౌకర్యాలు కల్పించడంతోపాటు కంప్యూటర్ విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఆంగ్ల మాధ్యమంలో బోధించి ఆంగ్లభాషపై విద్యార్థులు



2 లో..

## తెరపైకి మళ్లీ.. పల్లె పోరు

**ఎన్నికల నిర్వహణకు అధికారుల కసరత్తు**

**ఇప్పటికే ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత**

**పంచాయతీ పోరులో పార్టీ పరంగా రిజర్వేషన్లు సాధ్యమేనా**

**2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు రిజర్వేష అమలు**

**2024 ఎస్ ఈ ఈ ఈ పి సి నివేదికల ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ల అమలకు అడుగులు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** తెరపైకి మళ్లీ పల్లె పోరు. గ్రామాల్లో వాతావరణం వేడెక్కుతోంది. పంచాయతీ ఎన్నికల నిర్వహణ దిశగా రాష్ట్రవ్యాప్తంగా అధికారులు భారీ కసరత్తు ప్రారంభించారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న పంచాయతీ రాజ్ ఎన్నికల నేపథ్యంలో పాలనాధికారులు ఇప్పటికే షెడ్యూల్‌కు సంబంధించిన భూసర్వేలు, ఓటర్ల జాబితాల పరిశీలన, రిజర్వేషన్ ప్రక్రియ,



2వ పేజీలో..

## నకిలీ బంగారంతో రూ. 12 లక్షలకు మోసం..



**అంతర్రాష్ట్ర నిందితుడు అరెస్ట్**

**వివరాలను వెల్లడించి మిర్యాలగూడ డీఎస్పీ రాజ శేఖర రాజు**

## భారత ఆహార సంస్థ డిజిటల్ కార్యాలయం ప్రారంభించిన కేంద్రమంత్రి ప్రహ్లాద జోషి

(మొదటి పేజీ తరువాయి..)

ధాన్యం సేకరణ పై కేంద్ర మంత్రి మాట్లాడుతూ దేశవ్యాప్తంగావ్యాప్తంగా రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తున్నామని, ప్రస్తుతం 915 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థం దేశంలో ఉందని, తెలంగాణతో కలిపి 2023 24 సంవత్సరంలో 2.25 లక్షల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. ప్రతినెల తెలంగాణకు 1.11 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను కేటాయిస్తున్నామని, లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3370 మెట్రిక్ టన్నుల గోధుమలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆహార భద్రత వ్యవస్థను పటిష్టం చేసేందుకు రేషన్ కార్డులన్నిటిని డిజిటలైట్ చేయడం జరిగిందని తెలిపారు. నల్గొండ జిల్లా ధాన్యం ఉత్పత్తి, ధాన్యం సేకరణలో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని, ప్రస్తుతం నూతనంగా ప్రారంభించిన ఎఫ్ సి ఐ డివిజనల్ కార్యాలయ ఆవరణలో ఉన్న గోదాంలో 62 వేల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థం ఉందని, ప్రభుత్వం భూమి ఇస్తే మరో ఎఫ్సిఐ గోదామును నల్గొండ జిల్లాలో ప్రారంభించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. 2014 15 నుండి తెలంగాణలో ధాన్యం సేకరణను 600!! పెంచినట్లు చెప్పారు . ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ ద్రవ్యవల్బణంతో బాధపడుతున్నాయని, ఇండియాలో కేవలం .25 శాతం మాత్రమే ఉందని, పియం సూర్య ఘర్ ముక్త్ బిజిలి పథకం కింద 20175 ఇండ్లకు 20 వేల కోట్లరాయితీతో పథకాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు వరి వైపే కాకుండా ఆయిల్ సీడ్స్, వాణిజ్య పంటలు పండించాలని కోరారు.

కోవిడ్ సమయంలో ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి తెలంగాణకు రావాల్సిన సబ్సిడీ 343 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేస్తామని చెప్పారు. అలాగే సిఎంఆర్ డెలివరీకి సంబంధించి 10 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న 1400 కోట్ల రూపాయల మంజూరుకు సరైన రికార్డులు సమర్పిస్తే పరిశీలించి వాటిని కూడా మంజూరు. చేస్తామని తెలిపారు.

రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి 2024 25 సంవత్సరానికి సంబంధించి బాయిల్డ్ రైస్ లక్ష్యాన్ని పెంచాలని, పదేళ్ల నుండి పెండింగ్లో ఉన్న 1400 కోట్ల రూపాయలను సీఎంఆర్ బకాయిలు చెల్లించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి సబ్సిడీ 343 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, 2024 25 ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీ కాలపరిమితిని 60 రోజులు పెంచాలని, 24 25 సంబంధించి యాసంగి 120 రోజులకు పెంచాలని, తెలంగాణకు అదనపు రేక్ ల సౌకర్యాన్ని కల్పించాలని, దీనివల్ల రైసు మూమెంట్ కు సులభం అవుతుందని, 2025 26 కు సంబంధించి ధాన్యం సేకరణ టార్గెట్ ను 80 లక్షల మెట్రిక్ టన్నుల నుండి పెంచాలని, ప్రస్తుత ఎఫ్సిఐ గోదాంలో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థం వరకు పెంచాలని కోరారు.దేశంలో తెలంగాణ ఖరీఫ్లో 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించిందని, 80 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తున్నదని, ఇదివరకే 29 వేల కోట్ల రూపాయలను ధాన్యం కొనుగోలుపై ఖర్చు చేయడం జరిగిందని ,రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు రాష్ట్రంలో 8800 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఆహార భద్రత కింద ప్రతి ఒక్కరికి 6 కిలోల నాణ్యమైన సన్నబియ్యాన్ని ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా బత్తాయి పంటకు ప్రసిద్ధి చెందిందని, అందువల్ల జిల్లాలో 2500 మెట్రిక్ టన్నుల సామర్థం కలిగిన బత్తాయి కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని, ధాన్యానికి సంబంధించి ప్రైవేటు ప్రభుత్వ భాగస్వామ్యంలో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థం కలిగిన గోదామును మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ,భారత ఆహార సంస్థ ఈడి వనిత శర్మ మాట్లాడారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, భారత ఆహార సంస్థ జిల్లా మేనేజర్ రాజు, ఎఫ్సిఐ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెరపైకి.. మళ్లీ పల్లె పోరు

(మొదటి పేజీ తరువాయి..)

నియోజకవర్గాల స్థిరీకరణ వంటి ప్రాథమిక పనులను వేగవంతం చేస్తున్నట్లు కనిపిస్తుంది. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇద్దరు పిల్లల నిబంధనను ప్రభుత్వం ఎత్తివేయడం గ్రామీణ రాజకీయాల్లో పెద్ద మార్పుకు దారి తీసే అవకాశముంది. గతంలో అర్హత కోల్పోయిన పలువురు నాయకులు ఈసారి బరిలోకి దిగే అవకాశం ఉండటంతో గ్రామాల్లో రాజకీయ లెక్కలు కొత్తగా మొదలయ్యాయి.

**పార్టీ చిహ్నాలపై పంచాయతీ పోరు సాధ్యమా?**

ఇంతవరకు పంచాయతీ ఎన్నికలు నిర్దళీయంగా జరిగాయి. అయితే ఈసారి పార్టీ చిహ్నాల ఆధారంగా ఎన్నికలు నిర్వహించే అవకాశంపై చర్చలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించిన చట్టపరమైన, రాజ్యాంగపరమైన అంశాలను పరిశీలిస్తున్నట్లు ఉన్నతాధికార వర్గాలు సంకేతాలు ఇస్తున్నాయి. పార్టీ ఆధారిత పోరు ఉంటే గ్రామస్థాయిలో నేరుగా రాజకీయ వేడి మరింత పెరగనుంది.

**జనాభా లెక్కలపై ఆధారపడి రిజర్వేషన్లు...**

2011 జనాభా లెక్కలను ఆధారంగా తీసుకుని ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే ఖరారు చేసింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మరో కీలక నిర్ణయం.. 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్ల అమలుకు చర్యలు చేపట్టింది. ఈ నివేదిక గ్రామీణ సామాజిక ఆర్థిక పరిస్థితులను విశ్లేషించిన నేపథ్యంతో రిజర్వేషన్ల కొత్త గా ఖరారు చేసే అవ కాశం ఉంది. గతంలో బీసీ ఓటర్ల ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లను అమలు చేసే పద్ధతి ఉంది.

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏర్పాట్లు వేగవంతం...**

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మూడు నల్గొండ, యాదాద్రిభువనగిరి, సూర్యాపేటల్లో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కుతోంది.మొత్తం 1,782 గ్రామపంచాయతీలకు, 15,568 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా,జిల్లా అధికారులు బూత్ స్థాయిలో సిబ్బంది ఎంపిక, నియోజకవర్గాల రిజర్వేషన్ ప్రక్రియ, పోలింగ్ స్టేషన్ల నవరణ వంటి పనులను దశలవారీగా పూర్తి పూర్తి చేసే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. నల్గొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలకు 7494 వార్డులకు ,సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలకు 4388 వార్డులకు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామ పంచాయతీలకు 370 4 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు ఇది ఇలా ఉంటే ప్రజాప్రతినిధుల పదవీ కాలం ముగియడంతో కొత్త నాయకత్వంకోసంగ్రామాలుసిద్ధమవుతున్నాయి.స్థానిక సమూహాల ప్రభావంతో ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనున్నాయి.ఇప్పటికే పలువురు ఆశావహులు తమ వర్గాలను ఏకం చేసుకోవడానికి పనుల పురోగతి, నిధుల వినియోగం, అభివృద్ధి ప్రణాళికలతో ప్రజలను ఆకర్షించేందుకు కసరత్తు మొదలుపెట్టారు.

## నకిలీ బంగారంతో రూ. 12 లక్షలకు మోసం

**మిర్యాలగూడ నవంబర్ 20 ప్రభాతవార్త**

అమాయకులను టార్గెట్ చేసి... వారి వివరాలను ముందుగా సేకరించి పరిచయం పెంచుకొని తనవద్ద తక్కువ ధరకే బంగారం ఉందని నమ్మించడం... శాంపిల్ గా ఒరిజినల్ గోల్డ్ ఇచ్చి... మిగతాది నకిలీ బంగారం అంటగట్టిన మోసగాన్ని గురువారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు వెల్లడించిన వివరాల ప్రకారం..... జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన కారపు శ్యాం సుందర్ మే నెల మొదటి వారంలో తన స్నేహితునితో కలిసి ఏపీలోని గుంటూరు జిల్లా పిడుగురాళ్ల కు కారులో వెళ్లారు. తిరిగి సొంత ప్రాంతానికి బయలుదేరే క్రమంలో... మిర్యాలగూడ పట్టణంలోని నార్కెట్ పల్లి!!అద్దంకి బైపాస్ వెంట ఉన్న ఉపారాణి దాబా హోటల్ వద్ద ఆగారు. అదే సమయంలో కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా కుడ్లిగి మండలం హురులికల్ కు చెందిన గోవిందప్ప... బాధితుడైన శ్యాంసుందర్ ను పరిచయం చేసుకొని ఫోన్ నెంబర్ తీసుకుని తక్కువ ధరకే బంగారం విక్రయిస్తామని నమ్మించాడు. ఈ క్రమంలో కర్ణాటకలోని హోస్ పేట్ పరిధి బనికల్ తీసుకెళ్లి ... ముందస్తు ప్లాన్ ప్రకారం ఓ కుండలో ఉంచిన బంగారం నాణాల నుంచి రెండు ఒరిజినల్ గోల్డ్ కాయిన్స్ ఇచ్చి కుండలో ఉన్నదంతా అసలు బంగారమని నమ్మించాడు. మే నెల మూడవ వారంలో గోవిందప్ప తన ముఠా సభ్యులతో కలిసి మిర్యాలగూడకు వచ్చి బంగారం ఇస్తానని శ్యాంసుందర్ వద్ద నుంచి రూ. 12 లక్షల నగదు తీసుకున్నారు. గోవిందప్ప, అతని అనుచరులు శ్యాంసుందర్ ని భయభ్రాంతులకు గురిచేసి నకిలీ బంగారం అంటగట్టి కారులో పారి పోయారు. మోసం గుర్తించిన శ్యాంసుందర్ టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ప్రత్యేక బృందాలుగా విచారణ చేశారు. గురువారం పట్టణంలోని అద్దంకి!!

నార్కెట్ పల్లి హైవే పై వాహన తనిఖీ చేస్తున్న పోలీసులు కర్ణాటక రిజిస్ట్రేషన్ ఉన్న కారుని తనిఖీ చేయగా గోవిందప్ప పట్టుబడగా, ముఠా సభ్యులైన మహేష్, లోహిత్, నాగప్ప, ప్రసన్న గంగప్పలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుడి నుంచి రూ. 5 లక్షల నగదు, 200 గ్రాముల ఫేక్ గోల్డ్, స్మార్ట్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సీసీ ఎస్ ఇన్స్ పెక్టర్ జితేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, టూ టౌన్ సీఐ జెట్టి సోమ నరసయ్య, ఎస్ ఐ లు రాంబాబు, విజయ్ కుమార్, సీసీ ఎస్ కానిస్టేబుల్ విష్ణు వర్ధనగిరి, పుష్పగిరి, వెంకట్ మహేష్ సాయి రామకృష్ణ లక్ష్మయ్య రాజశేఖర్ లు పాల్గొనగా కేసు చేదనలో ప్రతిభ చాటిన సిబ్బందిని అభినందించారు.

## సముదాయ సమావేశాలకు సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి..)

పట్టు సాధించేలా చర్యలు చేపట్టటం కంప్యూటర్ ల్యాబ్ లు పాఠశాలల్లో ప్రారంభించటం, 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించటం, మెరుగైన ఫలితాల సాధన పై దృష్టి సారించడం తదితర కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వ విద్యపై విద్యార్థులకు ఆసక్తి కలిగేలా వారి శ్రద్ధకు అనుగుణంగా పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందంతో ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. అమలు చేస్తున్న పథకాలన్నీ ఆశించిన లక్ష్యాలను సాధిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వము మరో అడుగు ముందుకేసి పాఠశాలల్లో సముదాయ సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈనెల 21 నుంచి 25 వరకు సముదాయ సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు సమాయత్తమయ్యారు. రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తాజాగా ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. 202526 విద్యా సంవత్సర క్యాలెండర్ ప్రకారం సంవత్సరంలో పాఠశాల సముదాయ సమావేశాలను ఏడు నిర్వహించాలి. ఇందులో భాగంగా నవంబర్ మాసంలో నాలుగు సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులలో సగం మంది ఈనెల 21న సముదాయ సమావేశాలకు హాజరు కావాల్సి ఉంటుంది. మిగిలిన సగం మంది ఈనెల 22న జరిగే సమావేశాలకు హాజరు కావాలి. ఉన్నత పాఠశాల భాషా ఉపాధ్యాయులకు ఈనెల 24న, భాషేతర ఉపాధ్యాయులకు ఈనెల 25న సముదాయ సమావేశాలు నిర్వహిస్తారు. సూర్యాపేట జిల్లాలో 64 పాఠశాలల సముదాయ సమావేశాల నిర్వహణకు 10.56 లక్షలు రూపాయలు మంజూరు చేశారు. నల్లగొండ జిల్లాలో 100 పాఠశాలల సముదాయ సమావేశాల నిర్వహణకు 16.50 లక్షల రూపాయలు మంజూరు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 50 పాఠశాలల సముదాయ సమావేశాల నిర్వహణకు 8.25 లక్షల రూపాయలు ప్రభుత్వము విడుదల చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 214 సముదాయాల సమావేశాల నిర్వహణకు రూ.35,31,000 నిధులు మంజూరు చేశారు. సముదాయ సమావేశాలలో పాఠశాలల్లో అమలు చేస్తున్న అంశాలను చర్చించనున్నారు. అనంతరము తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక రూపొందించి కార్యాచరణకు పూనుకుంటారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సమావేశంలో సంగ్రహణ మూల్యాంకన పరీక్ష 1, ఫలితాలు, అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష, తొలిమెట్టు అమలు బలోపేతం, ఏఐ బోధన ప్రగతి పై చర్చించనున్నారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సముదాయక సమావేశాల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన సైన్సు ప్రయోగ వినియోగం, పాఠశాల గ్రంథాలయాల బలోపేతంపై శిక్షణ, ఎస్ ఏ1 ఫలితాలపై సమీక్ష చేస్తారు. ఈ సముదాయక సమావేశాలకు ఉపాధ్యాయులంతా హాజరు కావలసి ఉంటుంది. ఎంతమంది ఉపాధ్యాయులు హాజరు అయ్యారు అనే వివరాలు పాఠశాల విద్య మొబైల్ ఫోన్ యాప్ లో నమోదు చేస్తారు. పాఠశాలల సముదాయ సమావేశాలు సత్ఫలితాలు ఇస్తాయని విద్యాశాఖ అధికారులు అంటున్నారు. ఉపాధ్యాయులు కూడా ఈ సమావేశాలకు హాజరై అవగాహన పెంపొందించుకుంటారు. ఒకవైపు ప్రభుత్వం మరోవైపు విద్యాశాఖ ఉన్నత అధికారులు పలు కార్యక్రమాలను విద్యాశాఖ పరంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులంతా బిజీ అయ్యారు. డిసెంబర్ నెలాఖరు నాటికి సిలబస్ పూర్తి చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ మాసంలో గ్రామపంచాయతీ ఎన్నికలు కూడా జరుగుతాయని సంకేతాలు వస్తున్న నేపథ్యంలో సమావేశాల నిర్వహణకు ఇదే సరైన సమయమని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. ఒకప్పుడు విద్యా బోధనకే పరిమితమైన ఉపాధ్యాయులు నేడు ఇతర శాఖల ఉద్యోగుల మాదిరిగానే వివిధ విద్యాశాఖ పనుల్లో నిమగ్నం అవుతున్నారు.

## భవిష్యత్‌కు దారి చూపెట్టేవి గ్రంథాలయాలు

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే వారికి గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకొని రాబోయే కాలంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి భవిష్యత్ లో స్థిర పడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గ్రంథాలయంలో వార్త పత్రికలు, కథల పుస్తకాలు, నావెల్స్ చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అలాగే ప్రతి రోజు 5 పేజీలు చదివి అలవాటు గా మార్చుకోవాలని కోరారుఆదునాతన సౌకర్యాలతో నూతన భవనం త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాలులో భాగంగా నిర్వహించినవ్యాస రచన, ఉపన్యాసం పోటీ, చిత్ర లేఖనం పోటీలలో ప్రతిభ చుపిన వారికి బహుమతులు అందజేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లక్ష రూపాయల చెక్కును విరాళంగా గ్రంథాలయమునకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగపిటి రామారావు, కార్యదర్శి బాలమ్మ,స్థానిక ప్రతి నిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం నిందితుడి అరెస్ట్

### బ్రూణహత్యలకు చేస్తున్న మల్టీ పర్పస్ హెల్త్ సూపర్వైజర్ అరెస్టు



**చిట్యాల, నవంబర్ 20, ప్రభాతవార్త** మైనర్ బాలికను మాయమాటలు చెప్పి గర్భవతులు చేసిన మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకొని, అట్టి మైనర్ బాలికకు అబార్షన్ చేస్తున్న రిటైర్డ్ మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్ ను అరెస్టు చేసినట్లు సిఐ కే నాగరాజు తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నార్కట్పల్లి మండలం బ్రాహ్మణవెల్లం గ్రామానికి చెందిన మైనర్ బాలుడు చిట్యాల మండలం లోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలికతో ఇంస్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకొని అట్టి బాలికను వారి గృహంలో ఎవరు లేని సమయంలో శారీరకంగా బలవంతంగా పలుసార్లు కలిశాడు. కొద్ది రోజుల తర్వాత ఇట్టి మైనర్ బాలిక అనారోగ్యంతో ఇంటికి రావడంతో బాలిక తల్లి చిట్యాల లోని భువనగిరి రోడ్డులో గల రిటైర్డ్ మల్టీ పర్పస్ హెల్త్ సూపర్వైజర్ అండాలు నడుపుతున్న సాయి తేజ హాస్పిటల్ నందు సంప్రదించారు. ఇట్టి మైనర్ బాలికను నల్లగొండలోని స్కానింగ్ సెంటర్ కు పంపంది. అట్టి మైనర్ బాలిక తల్లి స్కానింగ్ రిపోర్ట్ తీసుకొని అండాలు వద్దకు రాగా, మైనర్ బాలికకు మూడు నెలల గర్భవతి తనకు 25000 ఇస్తే గర్భం తొలగిస్తానని చెప్పడం జరిగింది. అదేరోజు సాయంత్రం బాలికకు ఒక టాబ్లెట్ ఇచ్చింది. ఇట్టి విషయం తెలిసిన ఐసిడిఎస్ స్టాఫ్, పోలీసులు ఆసుపత్రికి చేరుకొని అట్టి మైనర్ బాలికను, అదే సమయంలో పట్టణానికి చెందిన ఒక మహిళ మూడవ సంతానం వద్దని అబార్షన్ కోసం వేచి ఉండగా ఇద్దరిని నల్లగొండ లోని సఖీ సెంటర్ కి తరలించారు. ఫిర్యాదు మేరకు కేసు రిజిస్ట్రేషన్ చేసి పోలీసులు విచారణ చేపట్టారు. ఇట్టి విచారణలో పట్టణానికి చెందిన అండాలు అనే రిటైర్డ్ మల్టీ పర్పస్ హెల్త్ సూపర్వైజర్ గతంలో ఏఎన్ఎం గా పనిచేసిన అనుభవం ఉండటంతో తన నివాసంలోని సాయితేజ పేరు మీద ఒక హాస్పిటల్ ని ఏర్పాటు చేసి మూడవ సంతానం వద్దని నిర్ధారించుకున్న మహిళలకు పెళ్లి కాకుండా గర్భం దాల్చిన అవివాహితులకు 25వేల రూపాయలు చొప్పున మాట్లాడుకుని అక్రమంగా చట్ట విరుద్ధంగా అబార్షన్లు చేస్తున్ననే సమాచారంతో దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అబార్షన్ చేయడం కోసం మహిళలను నల్లగొండలోని ఒక స్కానింగ్ సెంటర్ కు పంపగా వారు స్కానింగ్ చేసి తిరిగి అండాలు వద్దకు పంపేవారు. తదుపరి అండాలు అట్టి స్కానింగ్ రిపోర్టులు చూసి కొందరికి టాబ్లెట్, మరికొందరికి ఆపరేషన్ ద్వారా అబార్షన్ చేస్తున్నట్లు విచారణలో తెలిసిందని తెలిపారు. మెడికల్ ఆక్ట్ ప్రకారం స్కానింగ్ సెంటర్ పై విచారణ జరిపి నేరం నిరూపణ అయితే స్కానింగ్ సెంటర్ పై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇట్టి కేసును నల్లగొండ డిఎస్పి కే శివరాం రెడ్డి పర్యవేక్షణలో సిఐ నాగరాజు, ఆధ్వర్యంలో ఎస్సై ఏం రవికుమార్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుల్ వెంకన్న, వినయ్ లను జిల్లా ఎస్పీ అభినందించారని ఆయన వివరించారు.

# మార్పులకు శ్రీకారం చుట్టిన ఆలయ అధికారి

### ఆకస్మిక తనిఖీలతో సౌకర్యాల పరిశీలన



**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 20** నిత్యం భక్తుల కోలాహలంతో ఆధ్యాత్మికతతో వెలుగుందుతూ ఉండేటువంటి తెలంగాణ శ్రీశైలం గా విరాజిల్లుతున్న చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చూడడంతో పాటు అవసరమైన మార్పు చేర్పులను చేస్తామని ప్రకటించిన ఆలయ నూతన కార్యనిర్వహణాధికారి సాల్వాది మోహన్ బాబు ఇచ్చిన మాట ప్రకారం ఆయా మార్పులకు శ్రీకారం చుట్టారు. గురువారం అమావాస్య సందర్భంగా వేల మంది భక్తులు ఆలయానికి తరలివస్తున్న నేపథ్యంలో వారికి ఎక్కడ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కొరకు ప్రసాదాలను తయారు చేసే ప్రసాదశాలను,లడ్డు కౌంటర్లు ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రసాదం నాణ్యత ప్యాకింగ్ వంటి విషయాలను స్వయంగా పరిశీలించి తగు సూచనలు అందజేశారు. అదేవిధంగా గట్టుపై పారిశుద్ధం, త్రాగునీరు, స్వామివారి పుష్కరిణిలో నీటి స్వచ్ఛత వంటి విషయాలను కూడా పరిశీలించారు. భక్తుల త్రాగునీటి అవసరాల కోసం తాత్కాలిక ఏర్పాట్లు చేశారు త్వరలో శాశ్వత పరిష్కారాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. పుష్కరిణిలో స్నానాలకు ఎప్పటికప్పుడు స్వచ్ఛమైన నీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని ఆయన అన్నారు. అంతకుముందు శ్రీ పార్వతీజడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము నందు కార్తీకమాసం సందర్భంగా నిర్వహించిన నిత్యరుద్రహోమంలో భాగంగా కార్తీకమాసం చివరిరోజు కావడంతో పూర్ణాహుతి నిర్వహించినారు. అమావాస్య సందర్భంగా శ్రీ స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక మాస పూజలు...వనభోజనాలు

**చిట్యాల రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త :**





చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులోని శ్రీరామలింగేశ్వర స్వామి గుట్ట వద్ద పవిత్ర కార్తీక మాసం బహుళ అమావాస్య కార్యక్రమాలు గురువారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయ అర్చకుడు రాగిచెడు జయంత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం, హోమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు స్వామివారి ఆశీర్వనాలు, తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈకార్యక్రమాలకు గ్రామస్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి, స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు ప్రాచీన కోనేరు వద్ద సంప్రదాయంగా కార్తీక దీపాలు వెలిగించి పూజలు జరిపారు. అనంతరం పలువురు భక్తుల సహకారంతో సంప్రదాయ పద్ధతిలో కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. అందరూ వన భోజనాలు చేసి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా అర్చకుడు జయంత్ కుమార్ శర్మ మాట్లాడుతూ హిందూ సంప్రదాయం ప్రకారం కార్తీక మాసం శివుడు, విష్ణువులకు అత్యంత ప్రీతికరమైన నెల అని, ఈ మాసంలో దీపాలు వెలిగించడం, తులసి పూజ చేయడం, ఉపవాసాలు ఉండటం ఎంతో ప్రత్యేకమన్నారు. ప్రకృతిలో భోజనం చేయడం ద్వారా దేవుని సృష్టిని స్మరించడం వనభోజనాల ప్రధాన ఉద్దేశమని వివరించారు. వనం అంటే ప్రకృతి, భోజనం అంటే ఆహారం.. ప్రకృతిలో, చెట్ల నీడలో భోజనం చేయడం ద్వారా మనిషి ప్రకృతి బంధం బలపడుతుందని తెలిపారు. ఈఆచారం సమాజంలో ఐక్యత, సత్సంగ భావనలను పెంపొందిస్తుందని వివరించారు. గుట్ట వద్ద మొదటిసారిగా కార్తీక వనభోజనాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, అఖిలపక్ష నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**నేరేడుచర్ల (పాలకవీడు) నవంబర్ 20 ప్రభాతవార్త**





విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన పాలకవీడు మండలం లోని ఎల్లపురం గ్రామంలో గురువారం జరిగింది. ఎస్ ఐకోటేష్ వివరాల ప్రకారం ఎల్లాపురం గ్రామానికి చెందిన రైతు పెండెం సైదులు(40) పొలం గట్టుపై ఉన్న గడ్డితోపాటు చెట్లను కొడవలితో కోస్తుండగా ఆ చెట్ల మధ్యలో కనిపించ కుండా నేలపై పడి ఉన్న విద్యుత్ వైరును కూడా కొడవలితో కోయడంతో ఆ కొడవలికి విద్యుత్ సరఫరా జరిగి షాక్ గురై అక్కడికక్కడే మృతి చెంది నట్లుమృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారని భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**గరిడేపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త :**



గరిడేపల్లి మండలంలోని గానుగ బండ గ్రామంలో బుధవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో ఒక మహిళ మృతి చెందింది. గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గానుగ పంట గ్రామంలో షేక్ సైదాబీ (45) భర్తతో కలిసి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుందని తెలిపారు. బుధవారం రాత్రి గ్రామంలో జరుగుతున్న భజన కార్యక్రమానికి వెళ్లి అనంతరం ఎవరికి చెప్పకుండా ఇంటికి వెళ్లిందని, రాత్రి పది గంటల సమయంలో గ్రామానికి చెందిన పోకల వెంకటేశ్వర్లు పశువుల పాకలో సైదాబీ చనిపోయి ఉండడాన్ని గడ్డి వేసేందుకు వచ్చిన వెంకటేశ్వర్లు చూసి సమాచారాన్ని సైదాబీ బంధువులకు పోలీసులకు అందించినట్లు తెలిపారు. సైదాబీ మరణానికి కారణం అదే గ్రామానికి చెందిన పాలెల్లి హుస్సేన్ అనే వ్యక్తిపై అనుమానం ఉందని మృతురాలి భర్త షేక్ సైదా హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

# అన్నదాన షెడ్డు నిర్మాణానికి విరాళం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 20**

నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవా లయంలో నిత్య అన్నదానం నిర్వహించడానికి గాను షెడ్డును ఏర్పాటు చేయ డానికి పట్టణా కేంద్రానికి చెందిన రాధారపు యాదగిరి 30 వేల రూపాయల విరాళాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బెల్లీ వెంకన్న గురుస్వామి ఆయనను అభి నందించి ఆత్మీయ సత్కారం చేశారు. దాతలు ముందు కు వచ్చి ఆలయ అభివృద్ధికి సహ కరించాలని కోరారు. గత ఎన్నో ఏళ్లుగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఆలయంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు దాతలు ఆర్థికంగా హార్దికంగా ముందుకు రావాలని కోరారు ఈనెల 27న ఆలయ ప్రాంగణం లో దాతల సహ కారంతో శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి పంచలోహ విగ్రహ ప్రతిష్ట మహోత్స వానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు.

### దస్తావేజులు పోయినవి

ఒరిజినల్ స్థిరాస్థి విక్రయ దస్తావేజు పోయినవి.. వ్రాయించి ఇచ్చిన వారు. తెలంగాణ రాష్ట్రం సూర్య పేట జిల్లా, సూర్యపేట పట్టణం ఇంటి నెంబర్. 111 140 బలరాం తండా కాపురస్తులు వాంకుడోతు రవి తండ్రి రాగ్య, వృత్తి వ్యవసాయం వ్రాయించు కున్న వారు. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఇంటి నెంబర్ 3 76 నివాసి అజ్మీర వెంకటరాములు తండ్రి రాంజీ వృత్తి వ్యవసాయం ఈ కింద తెలిపిన వివరాలతో కూడిన ఒరిజినల్ స్థిరాస్థి విక్రయ దస్తావేజులు భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక బస్టాండ్ నందు తేది 15.11.2025 నాడు పోయి నవి వివరాలు : డాక్యుమెంటు నెంబర్ 3008/2020 రిజిస్ట్రార్ కార్యాలయం సూర్యపేట.. సూర్యపేట గ్రామం , సర్వే నెంబర్ 89/1, ఖాళీ స్థలం, విస్తీర్ణం 200 చ.గజాలు.

## గో ఆధారిత వ్యవసాయంపై అవగాహన

నడిగూడెం, నవంబర్ 20, ప్రభాతవార్త:

ఈ నెల 22న నల్గొండ కలెక్టరేట్ ఉదయాదిత్య భవన్ లో గో ఆధారిత వ్యవసాయం (సుభాష్ పాలేకర్ కృషి ) పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నడిగూడెం కు చెందిన ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్కు చెందిన సేవ్ సంస్థ వ్యవస్థాపకులు విజయరామ్ హాజరువుతున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, జీవన శైలి, ఆహారపు అలవాట్లు, దేశీయ విత్తన ప్రాధాన్యత, భూసారం పెరిగేందుకు పాటించాల్సిన పద్ధతులు తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

## చిలుకూరు పిఎసిఎస్ కు బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు

చిలుకూరు, నవంబర్ 20, ప్రభాతవా



అఖిలభారత సహకార వారోత్సవాలలో భాగంగా తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ గన్ ఫౌండ్రీ హైదరాబాద్ వారు సూర్యపేట జిల్లా నుండి బెస్ట్ పర్ఫార్మెన్స్ ఉన్న ప్రాథమిక సహకార సంఘాలను గుర్తించారు. అందులో చిలుకూరు ప్రాథమిక సహకార సంఘం ఎంపికైంది. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా గురువారం చిలుకూరు సొసైటీ చైర్మన్ అలస కాని జనార్ధన్ బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. సంఘ అభివృద్ధికి కృషిచేసిన పాలకవర్గ సభ్యులకు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జానకి నగర్ లో వివాదాస్పదంగా డొంకదారి



చిలుకూరు, నవంబర్ 20, ప్రభాతవా

మ్తండలంలోని జానకి నగర్ గ్రామంలో గత కొన్ని నెలలుగా వివాదాస్పదంగా మారిన డొంకదారి భూమి సర్వే గురువారం కూడా మరో మారు ఆగిపోయింది. సర్వే చేసేందుకు సర్వే అధికారులు ముందస్తుగా రైతులకు నోటీసులు జారీ చేశారు. ఇరు వర్గాలకు చెందిన రైతులు సర్వేకు వచ్చారు. ఉదయం 11 గంటలకు భూమిని సర్వే చేసేందుకు పోలీస్ బందోబస్తు తో రెవెన్యూ, సర్వే అధికారులు ఘటన స్థలం కు వచ్చారు. అధికారులు ఇరువర్గాలతో మాట్లాడిన సమన్వయం లేకపోవడంతో సర్వేను అధికారులు నిలిపివేశారు. ఆర్డిఓ కార్యాలయంలో ఇరు వర్గాలతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేసిన తరువాత ఇరువర్గాల అంగీకారంతో డొంక భూమి సర్వే చేస్తామని ఏ డి ఏ శ్రీనివాసరెడ్డి తెలపడంతో అక్కడినుండి అందరూ వెళ్లిపోయారు. సర్వే భూమి వివాదాస్పదంగా ఉండడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిలుకూరు పోలీస్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధ్రువ కుమార్, డి ఐ ఓ నయర్ మండల ఇంచార్జ్ సర్వేర్ నాగార్జున, ఆ రైలు సీత రామచంద్రరావు శ్వేత, రైతులు పాల్గొన్నారు.

## రైతుసంఘం నూతన కార్యవర్గం నియామకం..

హుజూర్ నగర్ రూరల్,నవంబర్20,



శ్రీనివాసపురం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం గ్రామశాఖ మహాసభను గురువారం నిర్వహించారు. ఈ మహాసభలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం మాట్లాడు తూ ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పంటలకు మద్దతు ధర అందించాలన్నారు. అనంతరం రైతుసంఘం గ్రామ శాఖ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కట్ట కృష్ణారావు, పారుపల్లి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగళ్ళ వెంకటచంద్ర, స్థానిక రైతు సంఘం సభ్యులు తంగేళ్ల గోపరాజు, నూకల లక్ష్మీనరసింహా, నూకల అంజయ్య కట్ట చిన్న గోపాలరావు, గంగరాజు లింగయ్య, సతీష్, నాగరాజు ,రాజశేఖర్, వెంకటరెడ్డి, రాకేష్ ,సాయి, సైదులు ,అన్నపూర్ణ ,మల్లికార్జున్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థి ప్రతిభ.

.కోదాడ, నవంబర్ 20, ప్రభాతవార్త :



భగవాన్ సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ విద్యార్థి కె.గౌరీశ్రీ జిల్లా స్థాయిలో మూడవ బహుమతి సాధించినట్లు కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ యువత మంచి భవిష్యత్తు కోసం ప్రస్తుతం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలలో అధిక సంఖ్యలో వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొనగా తమ కాలేజ్ విద్యార్థి జిల్లా స్థాయిలో మూడవ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కళాశాల లో జరిగిన కార్యక్రమం లో గౌరీశ్రీ ను డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరెస్పాండెంట్ వేణుగోపాల్ రావు, ప్రిన్సిపాల్ జీ వీ, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ పీ ఎన్ ఆర్ , క్యాంపస్ ఇంచార్జ్ మోనిక లతో పాటు పలువురు అధ్యాపకులు అభినందించారు.

## ఆయిల్ ఫామ్ సాగుతూ అధిక ఆదాయం.



.....కోదాడ,నవంబర్ 20, ప్రభాతవార్త:

ఆయిల పామ్ సాగుతో అధిక ఆదాయం పొంద వచ్చని కోదాడ డివిజన్ కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ పద్మజ, డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారిని పి అనితలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామం లో పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఆయిల్ పామ్ సాగుపైనా రైతు లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. ఆయిల్ పామ్సాగు చేసిన రైతులకు ప్రభుత్వం తరపున సబ్సిడీ అందజేస్తున్నట్లు తెలిపారు. డ్రిప్ పరికరాలపై ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం, బీసీ, చిన్న, సన్నకారు రైతులకు 90శాతం, ఓసీ రైతులకు 80శాతం రాయితీ వస్తుందన్నారు.రైతులు ఆయిల్ పామ్ పంట వేసిన తరువాత అంతర పంటల సాగు, ఎరువుల నిమిత్తం ఎక రాకు రూ.4,200 చొప్పున నాలుగేళ్ల పాటు అందజేయనున్నట్లు తెలిపారు . ఒక్కసారి నాటితే పంట దిగుబడి 3వ సంవత్సరం నుంచి మొదలై 30 ఏళ్ల పాటు ప్రతినెలా ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ పామ్ అన్నారు. రూ.200 విలువ గల మొక్కల ను కేవలం రూ.20లకే ఒక్కో ఆయిల్ పామ్ మొక్కను రైతులకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వ ఆర్వంలో సంబంధిత కంపెనీ తో బై బ్యాక్ అగ్రిమెంట్ కూడా ఉంటుదని తెలిపారు. నీటి వసతి ఉన్న రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలన్నారు. ప్రతి ప్రాథమిక సహకార సంఘానికి 100 ఎకరాల నిర్దేశ లక్ష్యం ఉందని, దాన్ని సాధించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పీఏ సీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి,సి ఈ ఓ మంద వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అవినాష్, ఉద్యాన విస్తరణ అధికారి రంగు ముత్యం రాజు, పతంజలి ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ లు ప్రభాకర్, రమాదేవి,క్షేత్ర సహాయకులు ఎం నరేష్, బి లక్ష్మణ్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డులకు నిరీక్షణ

నడిగూడెం, నవంబర్ 20, ప్రభాతవార్త :

నూతన కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు అందకపోవడంతో కొంతకాలంగా నిరీక్షిస్తున్నారు. సర్వర్ సమస్యతో జాబ్ కార్డు లు పొందలేకపోతున్నారు. రెండు మూడు మాసాల్లో వ్యవసాయ పనులు గ్రామాల్లో ముగుస్తాయి. వచ్చే ఫిబ్రవరి నుంచి ఉపాధి పనులు ప్రారంభమవుతాయి. దీంతో కొత్త కూలీలకు ఉపాధి పనులు కల్పించాలంటే జాబ్ కార్డులు జారీ చేయాలి. ఇందిరమ్మ గృహాల నిర్మాణాల పనులకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగి ఉంటే 90 రోజులపాటు పని దినాలను కల్పించనున్నారు. రోజుకు రూ.307 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తారు. నూతన జాబ్ కార్డులు మంజూరు చేయాలని ఉన్నత అధికారుల నుండి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో 23 మండలాలు 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ప్రస్తుతము జాబ్ కార్డులు 2.58 లక్షలు ఉన్నాయి. గ్రామాల్లో ఉపాధి సిబ్బంది జాబ్ కార్డు లేని వారి వివరాలను సేకరిస్తున్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి మంజూరు చేయాలని కోరుతున్నారు. సర్వర్ సమస్యతో జాబ్ కార్డుల జారీ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. జాబ్ కార్డు ఉంటే వంద రోజులు పని దొరుకుతుంది. అధికారులు స్పందించి సర్వర్ సమస్యను పరిష్కరించి కొత్త జాబ్ కార్డు లు మంజూరు చేయాలని కోరుతున్నారు.




## పుస్తక పఠనంతో విజ్ఞానం..



. కోదాడ, నవంబర్ 20, ప్రభాతవార్త :

పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుందని కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హడ్స రాణి పేర్కొన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక కేఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను ఆమె ప్రారంభించారు.విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. పుస్తక పఠనం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని, నిత్యజీవి తంలో పుస్తకాలను ఒక భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచిం చారు. ఈ పుస్తక ప్రదర్శనలో వివిధ రకాల విద్యా సంబంధిత, సాహి త్య, వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను విద్యార్థులకు ప్రదర్శ నలో అందుబాటులో ఉంచామని కళాశాల గ్రంథ పాలకులు మాతంగి యాకోబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నిర్మలా కుమారి, సైదిరెడ్డి,శ్రీలత, మహమ్మద్ రఫీ, బాలరాజు,యాదమ్మ, సురేష్, వేణు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో అన్నదానం

నడిగూడెం, నవంబర్ 20, ప్రభాతవార్త:



కార్తీక మాసం చివరి గురువారాన్ని పురస్కరించుకొని నడిగూడెం సాయి మందిరంలో సాయిబాబాకు పంచ హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మందిర పూజారి రాజశేఖర్ శర్మ భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సాయి అన్నప్రసాద వితరణ కేంద్రంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎమ్ వి రమణ రావు మహేష్ కృష్ణమూర్తి సూర్యప్రకాశరావు ఉషారాణి విజయరామారావు ఉష దాతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు పై రైతులు దృష్టి సారించాలి

నడిగూడెం, నవంబర్ 20, ప్రభాతవార్త:



రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ కొల్లు రామారావు కోరారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలోని సంఘ గోదాము నందు ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టిందని రైతులను ప్రోత్సహించేందుకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు.నడిగూడెం మండల ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ మాటాడుతూ ఆయిల్ ఫామ్ పంట ను సాగు చేసిన ఎస్సీ, ఎస్టీల రైతులకు నూరు శాతం, బీసీలకు 90!! , ఇతర రైతులకు 50!! సబ్సిడీ ఇస్తుందన్నారు ఎకరానికి 57 మొక్కలు అందిస్తుందని మొక్కలకు ఎరువు కొరకు ఎకరానికి 16,800 రూపాయలు చెల్లిస్తుందన్నారు. ఒక్కొక్క రైతుకు 12 ఎకరాల వరకు సబ్సిడీ అవకాశం ఉందన్నారు. 4 సంవత్సరాల పాటు సబ్సిడీస్తుందన్నారు. పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఆడిటర్ చంద్రకళ,సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి,ఆయిల్ ఫామ్ సాగు ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, పిఎసిఎస్ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ టు శ్రీశైలం లాంచీ శనివారం నుండి ప్రయాణం ప్రారంభం



నాగార్జునసాగర్, ప్రభాతవార్త నవంబర్,20

ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న నాగార్జునసాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణం ఈనెల 22 నుండి ప్రారంభం కానుంది. కృష్ణానది ఒడిలో నల్లమల్ల కొండల పచ్చని ప్రకృతి మధ్యన సాగే సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణం కోసం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈనెల 22 శనివారం నుండి సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర పర్యాటక వృద్ధి సంస్థ ఉన్నతాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నాగార్జునసాగర్ నుండి లాంచీలో శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు వన్ వే పెద్దలకు 2000 రూపాయలు, పిల్లలకు 1600 రూపాయలు( 5 నుండి 10 సంవత్సరంలు), సాగర్ నుండి లాంచీలో శ్రీశైలం వెళ్లి తిరిగి అదే లాంచీలో మరుసటి రోజు సాగర్ రావడానికి పెద్దలకు 3250 రూపాయలు,పిల్లలకు 2600 రూపాయలు గా టికెట్లను కేటాయించారు. లాంచీ ప్రయాణంలో మధ్యాహ్నం భోజనం సౌకర్యము లాంచీలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 22 నుండి ప్రతి శనివారము టికెట్ల బుకింగ్ ఆధారంగా సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని కొనసాగిస్తామని తెలిపారు. సోమవారం నుండి శుక్రవారం వరకు 100 టికెట్లను బుక్ చేసుకుంటే ప్రత్యేకంగా సాగర్ నుండి శ్రీశైలానికి లాంచీ ప్రయాణాన్ని ఏర్పాటు చేయనున్నట్లుగా వారు తెలిపారు. ఆన్లైన్ టికెట్ల కోసం డబ్ల్యూ డబ్ల్యు డబ్ల్యు టి జి టి డి సి.ఇన్ వెబ్ సైట్లో బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు హైదరాబాద్ లోని బషీర్ బాగ్ సెంట్రల్ రిజర్వేషన్ సెంటర్ :9848540371, 9848125720, మరియు నాగార్జునసాగర్ లాంచీ యూనిట్ :7997951023 ఫోను నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# సకాలంలో రైతు భరోసా లేదు..నేటికీ వడ్ల బోనసు రాలేదు



హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 20:

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేస్తూ నేటికీ వడ్ల బోనస్ అందించకపోవడం దారుణమని, తక్షణమే అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అనుముల మండలం ఇబ్రహీంపేట కొనుగోలు సెంటర్లో పరిశీలించి రైతుల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చి వారం రోజులు దాటిన బస్తాలు రాకపోవడం కాంటాలు కాకపోవటం వల్ల పట్టాల ఖర్చులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి వడ్ల బోనస్ ఇంతవరకు అందలేదని ఇప్పుడు ఇస్తానన్న బోనస్ ఎప్పటిక అందుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులకి మూడు కార్ల ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకపోవడంతో ప్రైవేట్ వడ్డీ వ్యాపారాలను అశ్రయిస్తూ అదనపు వడ్డీలకు తెచ్చుకొని అతివృష్టి అనావృష్టితో పంటలు పూర్తిగా నష్టపోయి పీకల్లోతు అప్పుల్లో కూలిపోయారని ఆవేదన వ్యక్తపరిచారు. గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి తక్షణమే ఎకరానికి 50,000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలుచేసి రైతులను ఆదుకోవాలని, తక్షణమే బకాయిగా ఉన్న రైతు భరోసా, బోనసులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సూచించారు. కౌలు రైతులకు కూడా గుర్తింపు కార్డులను ఇచ్చి రైతు భరోసా పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ఐకెపి వారు సెంటర్లను గుర్తించి అడుగున సిసి ఏర్పాటు చేసి ప్రభుత్వమే పట్టాలని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి వెంకటయ్య రాములు అంజమ్మ వెంకటమ్మ లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు

## స్వాముల భిక్ష లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

హాలియా, ప్రభాతవార్త,నవంబర్ 20:

అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన నాదేండ్ల రమేష్ అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వాములకు ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాములు అందరితో కలిసి భిక్ష చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు యడవెల్లి మహేందర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ నెంబర్ చాపల సైదులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, నల్లబోతు కొండల్, నాదెండ్ల ఆంజనేయులు, నల్లబోతు కొండల్, తలారి లక్ష్మణ్, అనుముల మధు తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టపరంగా ఇవ్వాలి

హుజూర్ నగర్ రూరల్ ,నవంబర్ 20 ,ప్రభాతవార్త

స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను చట్టపరంగా ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు అన్నారు.మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో సిపిఐ పార్టీ జాత కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యంకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధూళిపాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ చట్టపరంగా ఇవ్వాలని గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమం చేస్తూ జేఏసీగా ఏర్పడి, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇట్టి ఉద్యమాన్ని శాసన మండలి లో ప్రస్తావించి బీసీలు 42 శాతం చట్టపరమైన రిజర్వేషన్ సాధించే విధంగా ఉద్యమానికి తోడ్పాటు అందించవలసిందిగా వారిని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, లక్కవరం గ్రామ అధ్యక్షులు ఒరుగంటి మధు, బూరుగడ్డ గ్రామ అధ్యక్షులు ఎరగని గురుస్వామి, గోపాలపురం గ్రామ యూత్ అధ్యక్షులు చికూరి అశోక్ గౌడ్, చిలక రాజు అజయ్ కుమార్, కర్ణ కృష్ణ, శెట్టి శ్రీనివాస్, నిమ్మన కోటి శివ, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, కొట్టు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# అమావాస్య అన్నదానం

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 20, ప్రభాత వార్త :

హుజూర్ నగర్ పట్టణానికి చెందిన వాసవి, వాసవి వనిత లెజెండ్ క్లబ్ ల ఆధ్వర్యంలో గురువారం కార్తిక అమావాస్య సందర్భంగా పట్టణంలోని 550 మంది పేదలకు స్థానిక తహసిల్దార్ బండ కవిత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, వాసవి వనిత లెజెండ్ క్లబ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటే శ్వర్లు, ప్రధాన కార్యదర్శి టిపిరి శెట్టి ప్రవళిక హరీష్, కోశాధికారి కొండా లీలా, నాయకులు జూల కంటి అప్పారావు, మమత రైస్ మిల్లర్ అధ్యక్షుడు పోలిశెట్టి వెంకటేశ్వ ర్లు, చేపూరి నరసింహా రావు, పెండ్యాల నాని, గల్లా కొండల రావు, దోర్నాల దయా కర్, ఉప్పల రమేష్, చిల్లం చర్ల గీత ఆనంద్, అత్తలూరి నరసిం హారావు, కామిశెట్టి శేఖర్, మురళి, శ్రీనివాసరావు, ఏలూరి రాంబాబు, బోనాల నారాయణ రావు, గుండా శ్రీనివాసరావు, రమేష్, సోమిశెట్టి, చల్లా నిత్యశ్రీ, భూపతి శృతి, పావని, స్వామి గోపి, శ్యామల పాల్గొన్నారు






## విద్యుత్ చౌ ర్యం నియంత్రణకు పటిష్టమైన చర్యలు.

త్రిపురారం, నవంబర్ 20. ప్రభాతవార్త:.

అన్ని కేటగిరీల వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన విద్యుత్ సేవలందించేందుకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ సిద్ధంగా ఉందని అందుకు అనుగుణంగా ప్రభుత్వ టారిఫ్ ప్రకారం రెవిన్యూ పెంచుకోవాలని దానిని ఉల్లంఘించి విద్యుత్ చౌ ర్యానికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని మిర్యాలగూడ గ్రామీణ సహాయక డివిజన్ ఇంజనీర్( ఏడిఈ) రవీందర్ రెడ్డి అన్నారు. విద్యుత్ చోర్యం జరగకుండా నియంత్రించేందుకు విద్యుత్ అధికారులు మండలంలోని నీలాయిగూడెం,అంజనపల్లి, రాగడప, గంటారావు క్యాంపు గ్రామాలలో నాలుగు పదాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి విద్యుత్ మీటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీటర్లు ఉండి నాన్ ఐ ఆర్ ఎందుకు రావడం లేదని, విద్యుత్ వినియోగానికి, బిల్లుల వసూళ్లకు వస్తున్న వ్యత్యాసాలను సవరించేందుకు తనిఖీలు దోహదపడతాయన్నారు. వినియోగదారులు విద్యుత్ సిబ్బంది, అధికారులకు సహకరించి విద్యుత్ వినియోగంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా తమ శాఖ నుండి మెరుగైన సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ అ డావత్ బాలునాయక్, సబ్ ఇంజనీర్ పవన్ కుమార్, అక్షయ్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్ సింగ్, లైన్ మెన్ లు, అసిస్టెంట్ లైన్ మెన్ లు తదితర సిబ్బంది ఉన్నారు.

## ప్రతి పల్లెనా ముదిరాజ్ ఆత్మగౌరవ జెండా ఎగరాలి



హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 20:

నవంబర్ 21 తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం మరియు ప్రపంచమత్యకారుల దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో ముదిరాజుల ఆత్మగౌరవ జండా ఎగరవేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ కోరారు. గురువారం నాగార్జునసాగర్ నియోజకవర్గ కేంద్రం హాలియాలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మిక సంఘం డైరెక్టర్ జినకల ప్రసాద్ ముదిరాజ్, నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య ముదిరాజ్, మహాసభ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస ముదిరాజ్, మహాసభ మండల అధ్యక్షులు ఎలకాని వెంకటేశ్వర్లు ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు పుట్ట దుర్గారావు, ముదిరాజ్ సీనియర్ నాయకులు కేశబోయిన దుర్గారావు ముదిరాజ్, ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు దుగ్యాల రాములు ముదిరాజ్, మండాది మల్లేష్ ముదిరాజ్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ జిల్లా అధ్యక్షులుగా రవిశంకర్

హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 20:



బహుజన సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులుగా రావులపాటి రవిశంకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం హైదరాబాదులోని బి.ఎస్.పి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ చేతుల మీదగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రావులపాటి రవిశంకర్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులకి కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## స్వామి వారి పూజల వివరాలు, బోర్డులు ఏర్పాటు చేయాలి.

*.యాదగిరిగుట్ట, నవంబర్ 20,ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కొండపైన దేవస్థానం కార్యాలయంలో, కార్యనిర్వాదనాధికారి కి 140 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు మాట్లాడుతూ దేవస్థానం అధికారుల అనాలోచిత తీరుతో కనీస మోలిక సదుపాయాలు లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కొండపైన ప్రసాదాలు తిన్న తర్వాత చేతులు శుభ్రం చేసుకునే నీటిని భక్తులు తాగుతున్నారని కనీసం భక్తులకు సరిపడే తాగు నీరు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. దేవాలయ పరిసర ప్రాంతంలో ఎక్కడ కూడా స్వామివారి పూజా కార్యక్రమాల వివరాలు ,సేవలకు సంబంధించిన కనీసం బోర్డులు లేవని వాటిని ఏర్పాటు తక్షణమే చేయాలని అన్నారు. డోనర్ ద్వారా నిర్మాణం చేసిన అన్నదాన సత్రం పూర్తి అయ్యి నెలలు గడుస్తున్న ప్రారంభించలేదు సరిపడే భోజన వసతి లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రారంభించాలన్నారు.రిటైర్మెంట్ అయి ఖాళీగా ఉన్న డాక్టరు, అటెండర్, పోస్టులన్నిటిని భర్తీ చేయాలని, దేవాలయం ద్వారా అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలి.దేవాలయంలో నిత్యం స్వామి వారికి పూజలు చేసే అర్చకులకు గదిలేక అనారోగ్యాలకు గురవుతున్నారని తక్షణమే అర్చకులకు ప్రత్యేక వసతులతో కూడుకున్న గదిని ఏర్పాటు చేయాలని అన్నారు. సత్యనారాయణ వ్రత పూజ మండపాన్ని అడ్మిషన్ ఆఫీసులో ఏర్పాటు చేసి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసును వ్రత మండపానికి మార్చాలి. కొండపైన పని చేస్తూన ఎస్పీఎఫ్ సిబ్బంది కొండపైకి పరిమితమయ్యారని దేవాలయ పరిసర ప్రాంతాలలో భద్రత లేక దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రతి ప్రదేశంలో భక్తులకు భద్రత పరంగా ఎస్పీఎఫ్ సిబ్బందికి డ్యూటీ వేయాలని అన్నారు. భక్తులకు కోసం కొండపైన 100 టాయిలెట్స్ మెట్ల వద్ద టాయిలెట్స్ డార్మెంటరీ హాల్ ను ఏర్పాటు చేయాలన్నారు. పాత యోగానంద నిలయం స్థలంలో తక్షణమే భక్తుల సౌకర్యార్థం వసతి గదులను నిర్మాణం చేపట్టాలి. 150 రూపాయల అభిషేకం లడ్డును గుడి లోపల తయారు చేయాలని గత కొన్ని నెలలుగా కలెక్టర్ గారి ఇంట్లో పని చేస్తున్నటువంటి వంట పూజారిని తక్షణమే ఆలయంలో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 140 సమస్యలు తమ పరిధిలో పూర్తిచేసే అవకాశం ఉందని ఈ సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాలకు దిగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, బబ్బూరి శ్రీధర్, వ కల్లేపల్లి మహేందర్ పేరబోయిన బంగారీ, గోపగాని రాజు, గుండు వెంకటేష్ పాల్గొన్నారు.

## గత ఏడాది కంటే రూ.3.3। కోట్లు పెరుగుదల.

*యాదగిరిగుట్ట, నవంబర్ 20, ప్రభాతవార్త :*

తెలంగాణలోనే అతిపెద్ద, పవిత్రమైన మహిమాన్విత యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్తీకమాసం ఆదాయం గత ఏడాది కంటే భారీగా పెరిగింది. గత సంవత్సరం 2024లో వివిధ కైంకర్యా పూజలు ఇతర విభాగంలో నుండి కార్తీకమాసంలో 14 కోట్ల 30 లక్షల 69 వేల 481 రూపాయలు ఆదాయం రాగా, ఈ సంవత్సరం 2025లో కార్తీకమాసంలో 17 కోట్ల 62 లక్షల 33 వేల 331 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే 3 కోట్ల,30 లక్షల 63 వేల 850 రూపాయలు ఆదాయం పెరిగిందని వివరించారు. కార్తీక మాసంలో అతి ముఖ్య పూజ కార్యక్రమాలు అయిన సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలను వివరించారు. గత ఏడాది 24, 447 వ్రత పూజలు జరగగా, ఈ ఏడాది 25, 268 మంది పుణ్య దంపతులు వ్రతాలు చేసుకున్నట్లు చెప్పారు. కార్తీక మాసంలో 20 లక్షల 52 వేల 54 మంది భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవడంతో వసతుల ఏర్పాటుతో ఇబ్బందులు కలగలేదన్నారు.

## కాలుష్యం వెదజల్లుతున్న రైస్ మిల్లు పై చర్యలు తీసుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త :*

కాలుష్యం వెదజల్లుతున్న రైస్ మిల్లు పై చర్య తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్య క్షుడు కోలపూడి యోహాన్ నేతృ త్వంలో 14వ వార్డు స్థానికులు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా కోలపూడి యోహాన్ మా ట్లాడుతూ లింగగిరి రోడ్డు లో రైస్ మిల్లులు వెద జల్లుతున్న బూడి ద, ఇతర వ్యర్థ పదార్థాల వల్ల పట్టణంలోని 13వ వార్డు నుంచి 17 వ వార్డ్ వరకు కాలనీల ప్రజ లు నానా ఇబ్బందులు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ రైస్ మిల్లుల బూడిద వల్ల చాలా మందికి జ్వరాలు, దగ్గు, చర్మ, కంటి వ్యాధులు వస్తున్నా యని తెలి పారు. బూడిద వల్ల రహదారిపై ప్రయాణించే వాహన దారులు, పాదచారులు సైతం ఇబ్బందులు పడుతున్నారని అధికారులు వెంటనే చర్యలు తీసు కోవాలని కోరారు.

## మాజీ సర్పంచ్ నక్క లక్ష్మయ్య మృతి.. సరంపేట గ్రామానికి తీరని లోటు

*గట్టుపల్ /మర్రిగూడ ,20 నవంబర్, ప్రభాతవార్త :*



మర్రిగూడ మండలం సరంపేట గ్రామ మాజీ సర్పంచ్ నక్క లక్ష్మయ్య బుధవారం ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతివార్త తెలిసిన వెంటనే పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో చేరుకుని కుటుంబసభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు.సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో లక్ష్మయ్య గ్రామాభివృద్ధికి శ్రమించారని, పలు అభివృద్ధి కార్యక్రమాలను వ్యక్తిగతంగా పర్యవేక్షి ంచి గ్రామాన్ని ముందుకు నడిపించారని గ్రామ పెద్దలు స్మరించారు. గ్రామంలో రహదారులు, పారిశుద్ధం, తాగునీరు, సామాజిక సంక్షేమ కార్యక్రమాల అభివృద్ధిలో ఆయన కృషి మరువలేనిదని నివేదించారు.గురువారం నిర్వహించిన అంతిమ యాత్రలో గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష్మయ్య సేవలను గుర్తుచేసుకుంటూ కన్నీటి వీడ్కోలు పలికారు.

## ఘనంగా పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు.



*....చండూరు రూరల్,20 నవంబర్, ప్రభాతవార్త:*

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి , రాజ్యసభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 89 వ జయంతి వేడుకలను, మండలంలో గల ఇడికూడ గ్రామంలో ఆయన కుటుంబసభ్యులు పాల్వాయి శ్రవణ్ కుమార్ రెడ్డి , పాల్వాయి ్శతన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వారి స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి రమాదేవి , గోపిడి మాధవరెడ్డి, సుభాష్ రెడ్డి, ఇ రిగి మారయ్య, ఇ రిగి బిక్షమయ్య, లక్ష్మీపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దోపిడి, పీడనలు లేని సమాజ స్థాపనే సిపిఐ లక్ష్యం : పల్లా



*చ్లిలుకూరు, నవంబర్ 20, ప్రభాతవా*

ద్తేశంలో ఏనాటికైనా ఎర్ర జెండా నాయకత్వంలో దోపిడి, పీడనలు లేని సమాజాన్ని సాధించడమే (ఎర్రజెండా) సిపిఐ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు ప్రచార జాత గురువారం సాయంత్రం చిలుకూరుకు చేరింది.ఈ సందర్భంగా చిలుకూరు సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మహిళల బతుకమ్మ లతో ప్రసార జాతకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మంలో ముగింపు ఉత్సవాలకు అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు సానుభూతిపరులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన, ఏవైఎఫ్ నాయకులు చేపూరి కొండల్, సిపిఐ నాయకులు ఎస్. కె సాయిబెల్లి, ఆంజనేయులు రెమిడాల రాజు, కాంపాటి వెంకటయ్య, పిల్లుట్ల కనకయ్య, సిరాపురపు శ్రీను, బాలెబోయిన రాంబాబు, దొడ్డ రమేష్, పూల వాసు,టైలర్ మొగలాన, జానీ తదితరులు పాల్గొన్నారు.




## రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు



*చండూరు రూరల్, 20 నవంబర్, ప్రభాతవార్త:*

చండూరు మండలంలో గల తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం కార్తీక మాస బహుళ అమావాస్య సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పూజారులచే గణపతి పూజ , పుణ్యావాచనము , రుద్రభిషేకము, రుద్ర హోమం, మృత్యుంజయ హోమం, నవగ్రహాల హోమం, పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి అంబటి నాగిరెడ్డి, ఆలయ ధర్మకర్తలు కురుపాటి వెంకటమ్మ, బోయపల్లి రాములు, జిల్లా నరసింహ , కారు వంగ నరసింహ శర్మ, గ్రామ ప్రజలు , గ్రామ పెద్దలు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

*గట్టుప్పల్/మర్రిగూడ,20 నవంబర్, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి తండ్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు చేపట్టారు.రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం ద్వారా సేవాభావాన్ని ప్రదర్శించి, గోవర్ధన్ రెడ్డి జ్ఞాపకాన్ని స్మరించారు.ఈ కార్యక్రమంలో పందుల యాదయ్య గౌడ్, చెరుపల్లి ఈశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షులు జయప్రసాద్, మార్గోని వెంకటయ్య, హాస్పిటల్సూపరింటెండెంట్ శంకర్ నాయక్, డాక్టర్ శాలిని, హాస్పిటల్ సిబ్బంది, వడ్లకొండ శ్రీనివాస్, కుక్కల మహేందర్, పచ్చిపాల రాజు, కుక్కల వినోద్, బాకారం అశోక్, జింకల యాదయ్య, రామచంద్రం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ కొనుగోలు కేంద్రంపై తహసీల్దార్ తనిఖీ



*గట్టుప్పల్ /మర్రిగూడ,20 నవంబర్, ప్రభాతవార్త:*

మర్రిగూడ మండల కేంద్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్యాడి క్లీనర్ పనితీరును పరిశీలించడమే కాక రైతుల నుంచి వచ్చిన ధాన్యం నాణ్యతను తనిఖీ చేశారు. ఇప్పటివరకు కేంద్రానికి వచ్చిన మొత్తం ధాన్యం వివరాలను సేకరించి, సంబంధిత రికార్డులు సరిచూసారు.రైతులు తీసుకువచ్చిన ప్రతి లోటును రికార్డ్‌లో శుద్ధంగా నమోదు చేయాలని అధికారులు సూచించారు. కేంద్ర ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, పలువురు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సహకార రంగంలో అవకాశాలు అపారం

ఐ సి ఎం డైరెక్టర్ డా ఆర్ గణేషన్.

**నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 20** ఇనిస్టిట్యూట్ ఆఫ్ కోపరేటివ్ మేనేజ్మెంట్ హైదరాబాద్, ఆధ్వర్యంలో ఎంజియూలో విద్యార్థులకు సహకార రంగంలో అవకాశాలు పై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ డైరెక్టర్ డా ఆర్ గణేషన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలను సాధికారత వైపు నడిపించడంలో సహకార రంగం పాత్ర అనన్య సామాన్యమన్నారు. ఈ రంగంలో యువతకు అద్భుతమైన అవకాశాలు ఉన్నట్టు ఆయన వివరించారు. కేంద్ర, రాష్ట్ర చట్టాలకు లోబడి భావసారుభ్యత కల్గిన 20 మంది వ్యక్తులు ఎవరైనా సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవచ్చని, అలానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అనేక పథకాలను వినియోగించు కొని ఆర్థికంగా ఎదుగుతూ ఇతరులకు ఉపాధి సైతం కల్పించవచ్చున్నారు. దేశవ్యాప్తంగా సాకార రంగంలో సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. విశ్వవిద్యాలయ స్థాయి విద్యార్థులకు ఇంటర్నషిప్ అవకాశాలు సైతం ఉన్నట్లు తెలిపారు. ఎన్.సి.ఆర్.టి.ఇ సహకార రంగ ముఖ్యతను వివరిస్తూ పాఠ్యాంశంగా చేర్చినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో సైతం సహకార రంగంపై పాఠ్యాంశంగా చేర్చుటకు





సుముఖత వ్యక్తం చేయడంతో పాటు విద్యార్థులచే సహకార సంఘాన్ని ఏర్పాటుకు ఆమోదం తెలపడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. కేవలం పొదుపు, రుణాల వరకే పరిమితం కాకుండా విస్తృతమైన అవకాశాలను సైతం నేడు ప్రభుత్వం కల్పిస్తున్న దృశ్య యువత అందిపుచ్చుకొని ఆర్థిక పరిపుష్టి సాధించి స్వావలంబనతో కూడిన దేశ ఉన్నతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. యు సి సి బి ఎం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కౌత శ్రీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆచార్య ఆకుల రవి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి డా లక్ష్మీప్రభ, డా షరీఫ్ తదితర అధ్యాపకులు, ఐ సి ఎం అధ్యాపకులు డా ప్రసాద్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## తుంగతుర్తి టు హైదరాబాద్ కొత్త సర్వీసు ఎక్స్ప్రెస్ ప్రారంభం



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 20** సూర్యాపేట డిపో కొత్త సర్వీసు ప్రారంభం. నకిరేకల్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రయాణికులకు గొప్ప శుభవార్త ,.. ప్రయాణికుల సౌకర్యార్థం తుంగతుర్తి నుండి సాయంత్రం 5 గంటలకు ఎక్స్ప్రెస్ సర్వీసు ఆరవ పల్లి, జాజిరెడ్డి గూడెం, మాధారం ద్వారా నకిరేకల్ వచ్చి 6 గంటలకు హైదరాబాద్ వెళ్లి ఉదయం 5:50 కు. హైదరాబాద్ నుండి బయలుదేరి నకిరేకల్ వచ్చి 8:30 ఆరవ పల్లి ద్వారా తుంగతుర్తి సూర్యాపేట వెళ్లును ఇట్టి అవకాశాన్ని నకిరేకల్ ప్రాంత ప్రయాణికులకు వినియోగించుకోవాలని సూర్యాపేట డిపో మేనేజర్ బి.లక్ష్మి నారాయణ తెలిపారు ఆర్టీసీ కంట్రోలర్ ఎం .ఏ. మన్నన్ తదితరులు పాల్గొన్నారు

## రామలింగేశ్వరునికి భక్తిశ్రద్ధలతో అన్నాభిషేకం

**ముగింపు కి చేరిన కార్తీకమాస ఉత్సవాలు**

**గోపూజ,వడిబియ్యం,ఆకాశ దీపావనతం**





**నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 20** కార్తీక మాసం చివరి రోజు అమావాస్య పురస్కరించుకొని నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి అభిషేక పూజార్చనలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా గత నెల రోజుల నుంచి ప్రతి రోజు ఆలయంలో ప్రాతప్రదోషకాల అభిషేక పూజార్చనలు నిర్వహించారు చివరి రోజు సందర్భంగా ఆలయంలో గోపూజ గోవుకు గోమాతకు చీరసారే గర్భాలయంలో ఉన్న రామలింగేశ్వర స్వామికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ దాతృత్వంతో అన్నాభిషేకములు ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ మంగ, ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజాది కార్యక్రమాల అనంతరం అర్చనలు, సప్త హారతులు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు.సాయంకాలం ఆకాశదీప అవనతం,దాతలు యాద వెంకన్న సునీత దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నెల రోజులుగా కార్తీకమాస ఉత్సవాలు నిర్వహింపజేసిన ఆలయ అర్చక దంపతులకు భక్తులు వస్త్ర దానం పాదరక్ష దానం గొడుగు వివిధ రకాల దీప దానాలు స్వయంపాక దానాలు అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. భక్తి గీతాల తో నాద నీరాజనం సమర్పించిన భక్తులు నాగమణి,మంగమ్మ, రమాదేవి, లక్ష్మి,జయసుధ లు అద్భుతమైన గానంతో అందరినీ అలరించారు. పూజా కార్యక్రమాలలో తెల్సురి సత్తమ్మ, దూదిమెట్ల ప్రవంతి, రాజపాక సుజాత, వెముల మాధవి, వడ్డేగొని నాగమణి, జెరిపోతుల భరత్, సంతోష్, మంద దయాకర్, రఘు, దూదిమెట్ల పద్మ, మేడబోయిన మంగా, వెముల లక్ష్మి, శోభా రెడ్డి తదితరులు దీపాలు వెలిగించి భక్తితో నైవేద్యాలు సమర్పించారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 20** నార్కెట్ పల్లి పట్టణం లో ని శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 27న నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వారి పంచలోహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను ఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలుసుకొని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి, పుల్లెంల శ్రీనివాసులు స్వామి, గడ్డం శివరాం, కుమార్ స్వామి,బైరెడ్డి శ్యామ్సుందర్ రెడ్డి స్వామి,నడింపల్లి నాగరాజు స్వామి, రాధారపు యాదగిరి స్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య , నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**డిండి, నవంబర్ 20, ప్రభాతవార్త,** టీఎస్ యుటిఎఫ్ గుండ్లపల్లి మండల మహాసభలను జడ్పిహెచ్ఎస్ డిండి ప్రాజెక్ట్ గుండ్లపల్లి యందు గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ నల్ల నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డీఎలను వెంటనే విడుదల చేయాలని, తక్షణమే పిఆర్సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గండమల్ల రామారావు, ప్రధాన కార్యదర్శిగా నారోజు పవన్, ఉపాధ్యక్షులుగా కే హరిలాల్, ఎం సుజాత, కోశాధికారిగా సిహెచ్ రాంబాబు, ఎఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్ గా మహమ్మద్ ఖాజా రహమతుల్ల, సోషల్ మీడియా కన్వీనర్ గా సిహెచ్ సందీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు అభినందించారు.



## భక్తి పరవశంతో గిరి ప్రదక్షిణ

నార్కెట్పల్లి, ప్రభాతవార్త నవంబర్ 20



తెలంగాణ శ్రీశైలం గా విరాజిల్లుతున్నటువంటి ప్రసిద్ధ శైవ క్షేత్రం నార్కెట్పల్లి మండలం లోని చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో ప్రతినెల పౌర్ణమి మరియు అమావాస్య రోజులలో గిరిప్రదక్షిణ చేయడం ఎంతో శ్రేయస్కరం, అద్భుతమైన ఫలితాలను అందిస్తుందని విశ్వహిందూ పరిషత్ నల్లగొండ జిల్లా ధర్మసంపర్క విభాగం సభ్యులు అన్నారు. గురువారం అమావాస్య సందర్భంగా చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం గిరి ప్రదక్షిణను విభాగం సభ్యులు, హిందూ బంధువులు,శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. అనుకోని కారణాలవల్ల అరుణాచల క్షేత్ర గిరిప్రదక్షిణ చేయలేని భక్తులు చెరువుగట్టు గిరి ప్రదక్షిణ చేసినా అంతే ఫలితం దక్కుతుందని, ఆ పరమేశ్వరుడు భక్తిని తప్పక మెచ్చుతాడని వారు అన్నారు. అన్నింటా ఉన్న పరమేశ్వరుడు ఎక్కడ గిరి ప్రదక్షిణ చేసిన తత్ ఫలితాన్ని తప్పక అందజేస్తారని వారన్నారు. దేవస్థాన అధికారులు, ప్రభుత్వము గిరిప్రదక్షిణకు తగిన ఏర్పాట్లు చేసి క్షేత్ర ప్రాశస్త్యాన్ని మరింతగా పెంపొందించాలని కోరారు. కార్యక్రమంలో విభాగ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్నదానం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 20**



ప్రసిద్ధ సేవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడానికి అమా వాస్య సందర్భంగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ఎల్లారెడ్డిగూడెం ఆర్చి వద్ద ఉన్న శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యా నిత్యాన్నదాన సత్రం మరియు వృద్ధాశ్రమం ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి నెల అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ ఎంతో మంది భక్తులకు ఆకలి తీరుస్తున్న నిర్వాహకులకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు రంగ శేఖర్, మీలా సోమయ్య దాతలు సిబ్బంది పాల్గొన్నారు.

# టి ఎస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

మండల అధ్యక్షుడుగా సిలివేరు నారాయణ

**చింతపల్లి (డి ఏ పల్లి )నవంబర్ 20ప్రభాత వార్త:** టి ఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల మహా సభ మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామంలోని నవోదయ పబ్లిక్ స్కూల్ గురువారం మండల అధ్యక్షులు సిలివేరు నారా యణ అధ్యక్షతన మండల మహా సభ నిర్వహించారు..ఈ సంద ర్భంగా మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు కార్యదర్శి నివేదిక ను నివేదించడం జరిగింది. మండల ఉపాధ్యక్షులు వెంకటేశం సంతాపం తీర్మానం ను , మండల కోశాధికారి స్వామి ఆర్థిక నివేదిక ను, ప్రవేశ పెట్టారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస చారి హాజరై మాట్లాడుతూ... టి ఎస్ యు టి ఎఫ్ సంఘం భాధ్యత లు హక్కులు రెండు నేత్రాలు గా పనిచేస్తున్నదని అన్నారు.ఉపాధ్యాయులు పోరాట తత్వంను పెంచుకొని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కు తమ వంతు కృషి చేయాలని అన్నారు. కుటుంబ సంక్షేమనిధి కార్యక్రమం భారత దేశం చరిత్ర లో ఒక మహత్తర కార్యక్రమం అని పేర్కొన్నారు. వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక ను అందరూ చందాదారులు గా చేరి ఉద్యమం ను బలోపేతం చేయాలని అన్నారు.వివిధ దేశాల్లో జరుగుతున్న పరిణామాల గురించి వివరించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం గారు మాట్లా డుతూ ప్రభుత్వపాఠశాలలలో గత సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరం లో విద్యార్థుల్లో ఎన్రోల్మెంట్ పెరిగింది అని అన్నారు. ప్రభుత్వ



పాఠశాలలో నాణ్యమైన విద్య ను అందిస్తూ విద్యార్థులను అన్ని రంగాలలో పురోగమించుటకు యు టి ఎఫ్ కార్యకర్త లుగా ఉపాధ్యాయులందరు కృషి చేయాలని అన్నారు.టి ఎస్ యుటిఎఫ్ కార్యకర్తలు అందరూ సమాజంలో చేంజ్ మేకర్స్ గా పని చేయాలని అన్నారు. 23 ఆగస్టు 2010 సంవత్సరం కు ముందు నియా మకం అయిన ఉపాధ్యాయులకు టెట్ విషయం లో సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలని అన్నారు. టెట్ పరీక్షలో అశాస్త్రీయం గా ఉన్న సిలబస్ ను మార్పు చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న కరువు భత్యాలను విడుదల చేయాలి అని అన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు అందించాలని కస్తూర్బా స్కూల్ ఉపాధ్యాయులకు మినిమం స్కేల్ వర్తింప జేయాలని సమ్మె కాలంలో జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ నల్ల నరసింహ గారు ఉద్యమ గీతాలను ఆలపించి మహాసభకు హాజరైన ఉపాధ్యాయులను ఉత్తేజ పరిచారు. ప్రధాన కార్యదర్శి నివేదికపై చర్చల అనంతరం వివిధ తీర్మానాలను ఆమో దింపజేశారు. తదుపరి ఎన్నికల పరిశీలకులు జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి, ఎన్నికల అధికారి జిల్లా కార్యదర్శి కె.యాదగిరి సమక్షంలో నూతన మండల కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. నూతన మండల శాఖ అధ్యక్షులుగా సిలివేరు నారాయణ ప్రధాన కార్యదర్శి గా ఎం. ఆనంద్ బాబు, ఉపాధ్యక్షులు గా బి.వెంకటేశం, మహిళా ఉపాధ్యక్షురాలు గా కె. శశిరేఖ, కోశాధికారి గా ఇరిగి స్వామి , కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ కె.మోహన్ గార్ల ను ఏక గ్రీవం గాఎన్నుకున్నారు. ఎన్నికల కమిటీ అధికారి కోట్ల యాదగిరి నూతన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.తదనంతరం పదోన్నతి పై వెళ్ళిన సుమతి , ఇ . హనుమంతు , కె.చిన్న వెంకటేశ్వర్లు,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు శ్రీ నల్ల నరసింహ ,వెంకటేశం , పద్మ ని మండల శాఖ ఆధ్వర్యంలో టి ఎస్ యుటిఎఫ్ మెమెంటో జ్ఞాపికల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల సర్వ సభ్య సమావేశం కు జిల్లా ఎఫ్ డబ్ల్యు ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు దేవకుమార్ , గనిమళ్ళ శ్రీరాములు, నాంపల్లి మండల అధ్యక్షులు జింకలసత్యనారాయణ, మండల ఉపాధ్యక్షురాలు మెట్టు స్వర్ణ కుమారి,మండల ముఖ్య కార్యకర్తలు శ్రీరాములు, చంద్రయ్య, సత్య నారాయణ, శశిరేఖ, నిర్మల,సుజాత, తదితరులు పాల్గొన్నారు



## రైతులు రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టి ప్రమాదాలకు కారకులు కావొద్దు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 20** జిల్లాలో రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆర పోయడం వల్ల వాహన దారులకు ప్రయాణి కులకు ఇబ్బందులు కలిగి ప్రమా దాలు చోటు చేసుకుంటున్నా యని, రైతులు ఎవరు కూడా ధాన్యాన్ని రహదారుల పైన ఆరబోసి ప్రమాదాలకు కారకులు కాకూడదని జిల్లా యస్పి ఒక ప్రకటనలో తెలిపారు.రోడ్లపై ప్రయాణించే వాహనా దారులు ధాన్యం రాసులను గమనించక ప్రమాదాలకు దారితీస్తున్నాయని వివరించారు. ప్రత్యేకంగా రాత్రి సమయంలో రోడ్లపై ధాన్యాన్ని ఉంచి, రాళ్లు పెట్టడం,నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనబడక, వాహనాలు ఢీకొని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటువంటి ఘటనలు మానవ ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయని అన్నారు.రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఎండబెట్టే సమయాల్లో రహదారుల పై కాకుండా ఇతర సముచిత ప్రదేశాలను ఆరబెట్టుకుంటూ ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

## కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్

**నల్గొండ టౌన్ నవంబర్ 20, ప్రభాతవార్త.** కష్టపడి చదివితే దేనినైనా



సాధించవచ్చు అని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ అన్నారు. ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో ముగింపులో భాగంగా, గురువారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. చదువు లక్ష్యంగా పెట్టుకొని చదువుకుంటే జీవితంలో ఏది చదివిన వృధా కాదని, ఉన్నత స్థానంలో ఉంచుతుందని,చదువు అలవాటుగా చేసుకుంటే ఆలోచన శక్తి, సృజనాత్మక పెరుగుతుందని, విద్యార్థులు కొంత సమయాన్ని పుస్తక పఠనం చేయడం వల్ల శాంతి, సహనం, చిత్తశుద్ధి అలవడుతుందన్నారు.140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఇండస్ట్రీకి కావాల్సిన వస్తువులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, మన దేశ పౌరులు బాగా చదువుకొని మన ఇండస్ట్రీలకు సంబంధించిన వస్తువులను మనమే తయారు చేసుకునే విధంగా తయారవ్వాలి అన్నారు.గ్రంథాలయంలో పుస్తక పఠనం వలన జ్ఞానం పెరుగుతుందని, తాను ఇదే గ్రంథాలయంలో మూడు సంవత్సరాలు పుస్తక పఠనం చేశానని తెలిపారు. రామాయణం, చుక్కలు, చంద్రుడు, కథల పుస్తకాలు, నవలలు చదివానని విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తకాలు చదివి ప్రయోజకులు కావాలని తెలిపారు .అనంతరం ఆయన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, కార్యదర్శి బాలమ్మ, డి.ఎస్.పి స్పెషల్ బ్రాంచ్ టి. మల్లారెడ్డి, ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ యూసుఫ్ ఖాన్, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తురక కాశాల పోరాటానికై ఏకం కావలి

రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బడే సాబ్

ఇమాంపేటలో జెండా ఆవిష్కరణ



**తిప్పర్తి నవంబర్ 20 ప్రభాత వార్త** తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహీం గారు జిల్లాలోనీ 6 గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మోలానా అక్బర్ ఖాన్ రాష్ట్ర కమిటీ సభ్యులు హజరయ్యారు. ఇమాంపేటలో మొదటి జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మాటాడుతూ... తురక కాశాల పోరాటానికై అందరూ ఏకం కావలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు బడే సాబ్, ప్రధాన కార్యదర్శి షరీఫ్, లీగల్ సెల్ అడ్వైసర్ సయ్యద్ యమీన్ బాషా, యాదాద్రి జిల్లా అధ్యక్షులు షేక్ కరీం, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మోలానా. షేక్ రంజాన్ షేక్ లతీఫ్ షేక్ అలీ షేక్ కమల్ షేక్ మహమూద్ షేక్ మోలానా. షేక్ భాష పాల్గొన్నారు

## గుత్తా అమిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**చిట్యాల రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ లో చేరిన సాగర్ల వెంకన్న, పెండ్యాల ప్రభు, కొత్త పెంటయ్య, ఉయ్యాల లక్ష్మయ్య, రూపని రమణ, రూపని అశోక్, రూపని వెంకటయ్య, పాకాల పెద్ద పెద్దులు, గుండెగోని గోపాల్ తో పాటు పలువురికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్దన్, జనపాల శ్రీను, సాగర్ల భిక్షం, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, బొడ్డు శ్రీను, గుత్తా రవీందర్ రెడ్డి, ఉయ్యాల నరేష్, మేడబోయిన శ్రీను, రూపని భిక్షం, రూపని యాదయ్య పాల్గొన్నారు.



## నేరడ జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థుల పరీక్ష రుసుముకు చేయూత

**చిట్యాల రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త :** చిట్యాల మండలం నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకయ్యే రుసుము భారంగా మార కూడదన్న ధ్యేయంతో సీనియర్ జర్నలిస్టు కాసోజు శంకరాచారి తన మిత్ర బృందంతో కలిసి



ముందుకొచ్చి చేయూతనిచ్చారు. పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే 35మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.125 చొప్పున రూ. 4,375 పరీక్ష రుసుమును మీడియా జర్నలిస్ట్ నరేష్ ఆపాఠశాల ప్రధానో పాధ్యాయుడు జి.రామ్మోహన్ కు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా అనే మహ సంపదని ఎవరు ఎత్తుకెళ్లలేరని, విద్య మనిషికి వినయాన్ని, వివేకం, కీర్తిని ఇస్తుందన్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా బాగా చదివి మంచి మార్కులు సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## స్కూలుకు గైరాజరవుతున్న విద్యార్థిని సుష్మిత

**ఇంటికి వెళ్లి విద్యార్థి సమస్యలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త*

:భువనగిరి మున్సి పాలిటీ పరిధిలోని సింగన్నగూడెం, ఇందిరమ్మ కాలనీకి చెందిన పదవ తరగతి విద్యార్థిని బానోతు సుస్మిత ఇటీవల పాఠశాలకు తరచుగా హాజరు కాకపోవడం గమనించిన జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు గురువారం ఆమె ఇంటిని సందర్శించారు.సుస్మిత ఎందుకు బడికి నిరంతరంగా రాలేకపోతుందన్న విషయం తెలుసుకోవడానికి కలెక్టర్ ప్రత్యక్షంగా ఆమెతో మాట్లాడారు. ఈ సందర్భంగా సుస్మిత తన కుటుంబ పరిస్థితులను వివరించింది. తల్లి ఆరోగ్యం బాగాలేకపోవడం, తండ్రి మేస్త్రీ పనికి వెళ్లిపోవడం, ఇంట్లో అమ్మకు తోడుగా ఉండాల్సిన అవసరం రావడంతో ప్రతిరోజూ స్కూల్‌కు రావడం సాధ్యపడడం లేదని తెలిపింది. కలెక్టర్ వచ్చిన సమయానికి ఆమె అన్నయ్య తల్లిని ఆసుపత్రికి తీసుకెళ్లారని ఆమె వివరించింది.సుస్మిత పరిస్థితులను పూర్తిగా తెలుసుకున్న జిల్లా కలెక్టర్,




కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నీ ఇంటి సమస్యలను నేను చూసుకుంటాను,నువ్వు మాత్రం రేపటి నుంచే ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లి బాగా చదవాలని కలెక్టర్ సుస్మితను ప్రోత్సహించారు.ఇంట్లో చదువుకునే సౌకర్యాలు తక్కువగా ఉన్న విషయాన్ని గుర్తించిన కలెక్టర్, సాయంత్రం లోపు సుస్మితకు స్టడీ చైర్ , రైటింగ్ ప్యాడ్ పంపేలా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యా శాఖ అధికారులు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## శోభనాద్రిపురం సిపిఎం నాయకురాలు కమలమ్మ మృతికి సంతాపం

**కమలమ్మ పార్థివ దేహాన్ని విద్యార్థుల పరిశోధనా నిమిత్తం హాస్పిటల్ కి అందించిన కుటుంబ సభ్యులు**

*రామన్నపేట, నవంబర్ 20 ప్రభాతవా*





మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు సిపిఎం నాయకుడు, గ్రామ మొదటి సర్పంచి కొండకింది శ్రీనివాసరెడ్డి సతీమణి కొండకింది కమలమ్మ (90) హైదరాబాదలోని వారి నివాసంలో మరణించగా వారికి గురువారం సిపిఎం శోభనాద్రిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. సిపిఎం మండల కమిటీ సభ్యుడు ఎం.డి రషీద్, శాఖ కార్యదర్శి గోగు లింగస్వామి మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి 1940 సంవత్సరంలోనే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకొని అనేక పోరాటాలకు సారథ్యం వహించి శోభనాద్రిపురం గ్రామానికి మొదటిగా సర్పంచ్ బాధ్యతలు నిర్వహించిన కొండకింది శ్రీనివాసరెడ్డికి చేదోడు వాదోడుగా ఉంటూ ఆయన చేసే పోరాటాల్లో భాగస్వామ్యం అయిన కొండకింది కమలమ్మ త్యాగం మరువలేనిదన్నారు. కడదాకా కమ్యూనిస్టుగా బ్రతికిన నిజాయితీగల నాయకురాలని,వారి వారసులను కూడా వామపక్ష భావజాలం వైపు ఉండేలా చేశారన్నారు. కమలమ్మ పార్థివ దేహాన్ని కణనం చేయకుండా బాచుపల్లి మెడికల్ కళాశాలకు విద్యార్థుల పరిశోధనా నిమిత్తం వారి కుటుంబ సభ్యులు అప్పగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ సీనియర్ నాయకులు ఎండీ లతీఫ్, కొమ్ము అంజయ్య, నర్సింహా,ఎర్ర అంజయ్య,మారయ్య, ఇర్వి రవికుమార్, బీంపాక ప్రశాంత్, బోడిగే వెంకటేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బాలల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాల్సిందే

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

బాలల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయడానికి ప్రతి ఒక్కరు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు అన్నారు .గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు, వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం. మరియు అంతర్జాతీయ బాలల పరిరక్షణ హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. పిల్లలు వారి అభిలాష ప్రకారం వారిని ముందుకు తీసుకువెళ్ళడం, ప్రోత్సహించడం తల్లి దండ్రుల బాధ్యతని , పిల్లల హక్కులు. రక్షణ విషయాలాలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపైన మరియు సమాజం పైన ఉన్నదని తెలిపారు .అనంతరం పిల్లలకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాలలు బంగారు భవితకు పునాదని జిల్లా సంక్షేమ శాఖ తరపున బాల్య వివాహలు ఆపి కౌన్సెలింగ్ చేస్తున్నారని అన్నారు.జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహ రావు మాట్లాడుతూ పిల్లలు బడిలో ఉండాలి పనిలో కాదన్నారు. ఆపరేషన్ స్మైల్,ముస్కాన్ ద్వారా పని చేసే పిల్లలను రెస్క్యూ చేసి తిరిగి పాఠశాలలో జాయిన్ చేస్తున్నామని, వారిని పనిలో పెట్టుకున్న వ్యక్తులపై శిక్ష, జరిమానాలు విధిస్తున్నామన్నారు. పిల్లల హక్కుల గురించి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అవగాహన ఉండాలని. తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి కమిటీ మెంబర్లు . శివరాజ్. రుద్రమ దేవి. కునగళ్ల మల్లేశం. ఇస్తారి . సిడిపిఓలు శైలజ. సమీరా. బీ ఆర్ బీ. కో ఆర్డినేటర్. అనంత లక్ష్మి ..జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది.డీసీపీయు యూనిట్.గ్రేస్ కమీషన్ . గ్రేట్ కమీషన్. ఆదరణ. శాంతి నిలయం. ప్రభుత్వ బాల సదనం. జీవన జ్యోతి. చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్. పిల్లలు . స్కోప్ ఎన్ జీవో సోమ నర్సయ్య,తదితరులు,పాల్గొన్నారు.

## పురపాలక అవినీతిపై విచారణ జరిపించాలి

*భువనగిరి రూరల్ నవంబర్ 20 ప్రభాతవార్త:*

భువనగిరి పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న అవినీతిపై పూర్తి విచారణ చేసి అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రతి సంవత్సరం పండుగల ఖర్చులు, వివిధ సౌకర్యాల నిమిత్తం చేసే ఖర్చులను, జమ సమావేశం ఏర్పాటు చేసి వివరించేదని 10 లక్షలతో చేయాల్సిన పనులను నాలుగు ఇంతలు పెంచి 40 లక్షల వరకు జనరల్ ఫండ్ నుండి ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు చెల్లించే టాక్స్ రూపంలో వచ్చిన జనరల్ ఫండ్ ను ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జీతాలకు ప్రజలకు అత్యవసర ఇబ్బందులకు వినియోగించవలసిన ఫండ్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఇష్టారాజ్యంగా వినియోగిస్తున్నారని అన్నారు. గతంలో మున్సిపల్ డంపింగ్ యార్డు, డిఆర్సిసి సెంటర్ల ను మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటంలో భాగంగా మహిళా సంఘాల వారిని గుర్తించి వారి ద్వారా నిర్వహించడం జరిగేదని అలా కాకుండా కాంగ్రెస్ నాయకులు ఈ సెంటర్లను నిర్వహిస్తున్నారని తెలిపారుటిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కాజా అజీముద్దీన్, దిడ్డికాడి భరత్, తాడూరి బిక్షపతి, నాయకులు పాల్గొన్నారు.






## నిరుపేద యువకుడు ప్రవీణ్‌కు డాక్టరేట్

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 20(ప్రభాత వార్త)*



సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామానికి చెందిన పాలబిందెల చంద్రయ్య-పద్మ దంపతుల కుమారుడు పాలబిందెల ప్రవీణ్ భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ (పరిశోధన పిహెచ్.డి.) పట్టాను సాధించారు.గ్రామీణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి ఆధునిక "స్పిన్‌ట్రానిక్స్" (విద్యుత్ చలనం శాస్త్రం) రంగంలో పరిశోధన చేసి డాక్టరేట్ పొందడం గర్వకారణమని ప్రవీణ్ తెలిపారు.అతను ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భౌతికశాస్త్రంలో ఎం.ఎస్సీ పూర్తిచేశారు. .ప్రవీణ్ అనేక అంతర్జాతీయ శాస్త్ర పత్రికల్లో తన పరిశోధన వ్యాసాలు ప్రచురించుకున్నారు. ఆయన విజయంపై తన శిష్యుడిపై గర్వంగా ఉందని డాక్టర్ భాస్కర్ చంద్ర బెహరా తెలిపారు. ప్రవీణ్ కృషి, అంకితభావం, శాస్త్రీయ దృక్పథం ఈ విజయానికి కారణమని అన్నారు.ఈ సందర్భంగా ప్రవీణ్ తన పరిశోధనా గురువులకు, తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరిశోధన రాబోయే స్పిన్‌ట్రానిక్స్ పరిశ్రమకు ఎంతోఉపయోగపడుతుందని నిపుణులు వ్యాఖ్యానించారు.

## సమస్యల సాధనకై రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయండి:

**గీతా పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్**

*రామన్నపేట, నవంబర్ 20 ప్రభాతవార్త*

గీతా పనివారల సమస్యల పరిష్కారానికై ఈనెల 22న జరిగే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని గీతా పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం గీతా పనివారల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంతకుముందు ఉన్న జీవోల ప్రకారం గీతా పనివారల సమస్యలైన చనిపోయిన వారికి శాశ్వత వికలాంగులకు ఎక్స్‌గ్రేషియాను విడుదల చేయాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి మూడు నాలుగు ఏళ్ళు అవుతున్న గీతా పనివారలకు పింఛన్లను ఇంతవరకు మంజూరు చేయలేదని ఆయన విమర్శించారు. భర్త చనిపోతే భార్యకు పింఛన్లను పునరుద్ధరణ చేయాలని, 560 జీవో ప్రకారం 5 నుండి 10 ఎకరాలు ప్రతి గీత సొసైటీకి ఇవ్వాలని, కామారెడ్డి డిక్లరేషన్లు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, సంఘం సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, లగ్గొని యాదయ్య, బాలగోని నరసింహ, గంగాపురం యాదయ్య, కూనూరు కృష్ణ, చెరుకు శివరాజ్, గంగాపురం సైదులు, వీరమల్ల ముత్తయ్య, పల్లె మల్లేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సంగం ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు

**.భయాందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు.**



వలిగొండ నవంబర్ 20 ప్రభాతవార్త:మండలంలోని సంగం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో క్షుద్ర పూజలు నిర్వహించిన సంఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే సంగెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి పాఠశాలలో ముగ్గు వేసి పసుపు, కుంకుమలు, నిమ్మకాయలు పెట్టి వెళ్లారు. ఉదయాన్నే పాఠశాలకు విద్యార్థులు వచ్చి చూడగా క్షుద్ర పూజలు నిర్వహించినట్టు కనిపించడంతో భయాందోళనకు గురయ్యారు. విషయం తెలిసి తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తులు కొంతమంది వాటిని తొలగించి శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ క్షుద్ర పూజలకు వ్యక్తులను గుర్తించి శిక్షి ంచాలని పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టాలని కోరారు.




# వద్ద వీధిలైట్లు లైట్లు ఏర్పాటు చేయాలి

## జిల్లా అధ్యక్షులు రవినాయక్

*మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాత వార్త*

మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండ గ్రామపంచాయతీ లో డివైఎఫ్ఐ గ్రామ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ మాట్లాడుతూ చిల్లాపురం వెళ్లేదారిలో ఉన్నటువంటి అండర్ పాస్ వద్ద వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అండర్ పాస్ వద్ద లైట్లు లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రయాణికులు భయాందోళన గురవుతున్నారన్నారు. తక్షణమే రైల్వే, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కానీ అట్టి స్థలాన్ని పరిశీలించి విద్యుత్ స్థంబాలకు లైట్లు ఏర్పాటు చేసి ప్రయాణికులు ఇబ్బందులు



తొలగించాలన్నారు. చిల్లాపురం, బాబు సాయి పేట, భాగ్యగోపసముద్రం తండా, వాటర్ ట్యాంక్ తండా, రెడ్డీస్ ల్యాబ్ వెళ్లాలంటే ఆ దారి ఒకటేనని కావున అధికారులు వెంటనే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ధనావత్ బాబు నాయక్, అశోక్, మోలాలి, గణేష్, వినోద్, రవి, మంగతా తదితరులు పాల్గొన్నారు

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

## డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్



*మాడుగులపల్లి, నవంబర్ 20ప్రభాత వార్త*

పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్. అయన మాట్లాడుతూ,,సిబ్బంది,డ్యూటీ విషయం లో,రోగుల పట్ల నిరక్ష ్యల్లం వహిస్తే చర్యలుంటాయని,ఇన్ టైమ్ లోడ్యూటీకిరావాలని,సూచించారు. అనంతరం రికార్డులను, రిజిస్టర్ లను, ల్యాబ్, ఓపీ విభాగం, పెషేంట్ విభాగం, ప్రసూతి గదులను పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేశారు.అయన వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సంజయ్ కుమార్, ల్యాబ్ సిబ్బంది లక్షి ్మ నారాయణ, ఫార్మసిస్ట్ వెంకటేశ్వర్లు, రాములమ్మ మొదలగువరున్నారు.

# ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేత

*నాగారం నవంబర్ 20 ప్రబాత వార్త.*



నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామనికి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గైగుళ్ల నిరంజన్ స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగు నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే లక్ష రూపాయల తో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కు ధర్మ సమాజ్ పార్టీ నాయకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆయన వెంట బెల్లి వీరయ్య రావుల వినయ్ కొండ సాగర్ తదితరులు ఉన్నారు.

# సమాజంలో లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు మరువలేనివి

*.తుంగతుర్తి. నవంబర్ 20. ప్రభాత వార్త*



పేద ప్రజలకు లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు మరువలేని అని లైన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ గుడి పూరి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కీర్తిశేషులు ఓరుగంటి సత్యనారాయణ జ్ఞాపకార్థం సూర్యాపేట లైన్స్ క్లబ్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.సుమారు 120 మంది ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి,సమాజంలో పేద ప్రజలకు సేవలు అందించుటకు ప్రతి ఒక్కరూ దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి కొండల్ రెడ్డి తుంగతుర్తి లైన్స్ అధ్యక్షులు పాలవరపు సంతోష్, ప్రధాన కార్యదర్శి గుండ గాని రాము, ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి, పప్పుల వెంకన్న ఎనగందులగిరి ఎనగందుల సంజీవ, ఓరుగంటి సుశీల ఓరుగంటి సుభాష్ ఓరుగంటి శ్రీనివాస్ ఓరుగంటి శోభారాణి, పులుసు వెంకటనారాయణ గౌడ్, ఎనగందుల శ్రీనివాస్, లైన్స్ క్లబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయహక్కుల సాధనకు సమయం ఆసన్నం

*జాజిరెడ్డిగూడెం, నవంబర్ 20 (ప్రభాత వార్త)*



ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ముదిరాజ్ లోకవ ంతటికీ శుభాకాంక్షలు తెలియ జేస్తూ, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జాజిరెడ్డి గూడెం అధ్యక్షులు చింతల సైదులు, మండల ప్రధాన కార్యదర్శి సాయిని మధు ముదిరాజ్ మరియు కమిటీ సభ్యులతో కలిసి పత్రికా ప్రకటన విడుదల చేశారు.ప్రతి సంవత్సరం నవంబర్ 21న జరుపుకునే ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ముదిరాజ్ సమాజ ఐక్యత, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే ఆత్మగౌరవ దినమని ఆయన పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి, యువత ప్రగతికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా అర్వపల్లి జంక్షన్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముదిరాజ్ యువతతో పాటు స్థానిక ప్రజానీకం అందరూ పాల్గొని ఐక్యత, సామూహిక బలం చాటాలని చింతల సైదులు పిలుపునిచ్చారు.జనాభా ప్రాతిపదికన ముదిరాజ్ సమాజానికి రావాల్సిన న్యాయమైన హక్కులను సాధించే సమయం ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు.

# ఆడపిల్లల సంరక్షణ సామాజిక బాధ్యత

## సిడిపిఓ చంద్రకళ

*మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త*




ఆడపిల్లల సంరక్షణ సామాజిక బాధ్యత అని దామరచర్ల సీడీపీఓ చంద్రకళ అన్నారు. దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని బొత్తలపాలెం మోడల్ స్కూల్ లో గురువారం బేటీ బచావో బేటీ పడావో సదస్సు నిర్వహించి మాట్లాడారు. దంపతులు ఆడపిల్ల సంతానం భారంగా పరిగణించ వద్దన్నారు. వారి సంరక్షణకై అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక ఆహారం అందిస్తోందన్నారు. వారిని చదువు లో ప్రోత్సహించేలా ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతభ్రత పాటించాలని, బాల బాలికల హక్కులు బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి అవగహన కలిగి ఉండాలన్నారు. అఘాయిత్యాల నుంచి పోక్సో చట్టం ద్వారా రక్షణ పొందాలని కోరారు. అనంతరం విద్యార్థులు మత్తు పదార్దాలకు దూరంగా ఉండేలా నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సంధ్యారాణి, మాధవి, పోషన్ అభియాన్ బిసి రమణి, ప్రిన్సిపల్ నరహరి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పథకానికి అడ్డంకులు

*మాడుగులపల్లి నవంబర్ 20ప్రభాత వార్త*



పేదింటి ఆడపిల్ల వివాహానికి ప్రభుత్వం అందించే, కళ్యాణ లక్షి ్మ పథకం దారఖాస్తురాలి,దరఖాస్తును ధ్రువీకరించాల్సిన బాధ్యతను, ఇతర డిపార్ట్మెంట్ లకు అప్పగించడం సరైనది కాదని, దరఖాస్తూ దారుల వివరాలను,పరిశీలించి ధ్రువీకరించాల్సిన రెవిన్యూ డిపార్ట్ మెంట్,కాకుండా ఇతర డిపార్ట్మెంట్ లను భాగస్వామ్యం చేయడం సరికాదని,బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి డిమాండ్ చేశారు.అయన వెంట జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి,బీజేపీ నాయకులు నాగరాజు తదితరులున్నారు.

# ప్రజా ఉద్యమాల నిర్మాణంలో సిపిఐది కీలక పాత్ర

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

*.వేములపల్లి, నవంబర్ 20 ప్రభాత వార్త*

భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నడిపింది భారత కమ్యూనిస్టు పార్టీ అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సిపిఐ వందేళ్ళ చరిత్రను ప్రజలకు చాటి చెప్పేందుకు శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను ఉద్యమాల గుమ్మం ఖమ్మంలో డిసెంబర్ 26. నిర్వహించేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు ఈ సందర్భంగా ఈనెల 15న గద్వాల్ నుండి ప్రారంభమైన బస్సు జాత గురువారం వేములపల్లి మండల కేంద్రానికి చేరుకుంది, ఈ సందర్భంగా మండల కార్యదర్శి జిల్లా యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులంతా జాతకు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం కోసం కొట్లాడిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు బిజెపి పార్టీ ఏ ఒక్కరోజు కూడా భారతదేశానికి స్వతంత్రం కావాలని పోరాటాలు చేసిన దాఖలాలు లేవని ఒక్కరోజు కూడా జైలు జీతాన్ని అనుభవించిన పార్టీ కాదని అన్నారు మతోన్మాద పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలుగా మతోన్మాద చిచ్చులు పెడుతూ ప్రభుత్వాన్ని కొనసాగిస్తుందని అన్నారు ఏ ఒక్కరోజు కూడా నిరుద్యోగంపై నిరుప్పేద పై ఎన్నడూ కూడా మాట్లాడిన పార్టీ కాదని నరేంద్ర మోడీ అధికారం కోసం ఈవీఎంలు మార్చడం దొంగ ఓట్లను దండుకోవడంపై పెట్టిన దృష్టి ప్రజలపై ఏ ఒక్కరోజు కూడా పెట్టలేదని అన్నారు, నక్సలిజం పేరుతో అమాయక ప్రజలను కాల్చి చంపుతూ అధికారాన్ని కాపాడుకోవడమే ఎజెండాగా పెట్టుకుందని అన్నారు బిజెపి పార్టీ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రజల పక్షాన నిలబడి కొట్లాడడానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు



# నేడే మండల స్థాయి చెకుముకి పోటీలు

*మిర్యాలగూడ నవంబర్ 20 ప్రభాత వార్త*

ఈనెల 21న మండల స్థాయి చెకుముకి పోటీలు అన్ని మండల కేంద్రాలలోని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, రాఫెల్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో 8,9,10 తరగతుల వారికి నిర్వహించిన పరీక్షలో ప్రథమం వచ్చిన తరగతికి ఒక్కరి చొప్పున మొత్తం ముగ్గురు ఆ పాఠశాల టీమ్ గా మండల స్థాయి పరీక్ష కు అర్హులు అని తెలిపారు. ఇట్టి పరీక్ష తెలంగాణ సమగ్ర శిక్ష సహకారంతో జరుగుతుందని, ఎక్కువ సంఖ్యలో పాఠశాలలు మండల స్థాయి పరీక్షలో పాల్గొనాలన్నారు. మండల స్థాయిలో 4 టీమ్ లను ఎంపిక చేసి జిల్లా స్థాయి పరీక్షకు హాజరు అయ్యేటట్లు చూస్తామన్నారు. మిర్యాలగూడ మండల స్థాయి పరీక్ష ఎన్ఎస్పి క్యాంపు ప్రాథమిక పాఠశాల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మండల స్థాయి పరీక్ష ఎం ఆర్ సి లలో, మాడ్గులపల్లి మండల స్థాయి పరీక్ష జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల,దామరచర్ల మండల స్థాయి పరీక్ష ఎం ఆర్ సి లో నిర్వహిస్తున్నట్లు నిర్వహాకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో చంద్రశేఖర్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, కోలా శ్రీనివాస్, మధుసూదన్, ఉస్మాన్ అలీ, భద్రయ్య, సైదులు, కోటిరెడ్డి, నగేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# సామాజిక న్యాయం ఆర్థిక సమానత్వమే సిపిఐ లక్ష్యం

**. సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి**

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త :*



ప్రజలందరికీ సామాజిక న్యాయం ఆర్థిక సమానత్వమే సిపిఐ పార్టీ లక్ష యమని సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు. గద్వాలలో ప్రారంభమైన సిపిఐ ప్రచార జాత గురువారం రాత్రి హుజూర్ నగర్ చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లా డుతూ అధికారం ఉన్నా లేకున్నా గత 100 సంవత్స రాలుగా పార్టీ పేద బడుగు కార్మిక, కర్షక వర్గాల సంక్షేమం కోసం పోరాడుతుం దన్నారు. వామపక్ష పార్టీలన్నీ ఐక్యంగా ఉద్యమించి మతతత్వ బిజెపి ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి రాకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు ప్రభుత్వాలే ప్రజలకు నిజమైన పాలన అభివృద్ధి అందిస్తారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ పరుస్తూ కార్మిక కర్షకులను సంక్షోభంలోకి నెట్టుతుందన్నారు. సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహాలు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా పేదల సమస్యలు బతుకులు మారడం లేదని రాబోయే కాలంలో కమ్యూనిస్టులకే ఆదరణ ఉంటుందన్నారు. ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు నియంత్రత విధానాలు మాని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ భారీ బహిరంగ సభ తో ఒక రాజకీయ ప్రేరణతో ప్రజల ఆలోచన విధానంలో మార్పుకు కృషి చేస్తామన్నారు. ముందుగా జాతీయ మహిళా సమాఖ్య, సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యం లో బోనాలతో సిపిఐ జాతలో పాల్గొన్న నాయకులకు స్వాగతం పలికారు ఈ కార్య క్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు పుస్తెల సృజన, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవర మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ కొప్పోజు సూర్యనారాయణ, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు




## వైభవంగా పుష్పాభిషేకములు

*మేళ్ళచెర్వు నవంబర్ 20 ప్రభాత వా*



స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ ఎ ౦ చ వ ఋ ఖ ఆంజనేయస్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీగణపతి ఆలయాలలో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా గురువారం పుష్పాభిషేకములు కార్తీక దీపపూజలు, కార్తీక, దామోదర ఆరాధనలు, శ్రీవిష్ణుసహస్ర నామపారాయణములు, పంచామృత అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్థనలు గోమాతకు పూజలు, దైవ నామ స్మరణ భజనలు,ఆకాశదీపోత్సవములు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి: నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డితో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలకు రామాపురం విద్యార్థి అమృతఎంపికె

*మేళ్లచెరువు నవంబర్ 20 ప్రభాతవా*




మండలంలోని రామాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి దాసరి అమృత రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు భూక్యా రాములు నాయక్ మాట్లాడుతూ బొమ్మలరామారంలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా వాలీబాల్ పోటీలలో 8వ తరగతి విద్యార్థి దాసరి అమృత రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషమని అన్నారు . అమృత ను అభినందించి సత్కరించారు. రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గంధం రంగారావు, కొట్టే రవీందర్రావు, రెహానా బేగం , పిన్ని మధు, బాలాజీ,నాగేశ్వరరావు, భాస్కర రావు, మదన్మోహన్ గుప్తా , శ్రీనివాసరావు,చంద్రశేఖర రావు ,ఉపేందర్ తోపాటు స్కూల్ కమిటీ సభ్యులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన పోటీ

*నేరేడుచర్ల నవంబర్ 20 ప్రభాతవార్త*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు, ఆయన జనసేన పార్టీరాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ ను హైదరాబాద్ లోని కూకట్ పల్లి జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ గురించి చర్చించిన సందర్భంగా మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ లో సాధించిన విజయం స్ఫూర్తితో తెలంగాణ లో కూడా జనసేన పార్టీ కి ఆదరణ పెరిగిందని, తెలంగాణ లో కూడా రాబోయే స్థానిక ఎన్నికలలో పోటీ చేస్తాం అని పోటీ చేయడానికి అభ్యర్థులు ఆసక్తిగా ముందుకు వస్తున్నారని తెలిపారు రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వారిలో మహిళా విభాగం చైర్మన్ మండపాక కావ్యా, రాష్ట్ర నాయకులు దామోదర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గారు, వివిధ నియోజక వర్గాల ఇంచార్జ్ లు, ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులు, హుజూర్ నగర్ నియోజక వర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాము కాటుకు గురై మృతి చెందిన కుటుంబానికి చేయూత

*నేరేడుచర్ల నవంబర్ 20 ప్రభాతవార్త*



నేరేడుచర్లమండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన వస్తం త్రివేణి ఇటీవల పాము కాటుకు గురై మృతి చెందగా బీఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ గురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబమైన త్రివేణి కుటుంభాన్ని ప్రభుత్వం ఆదువాలని, దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ యూత్ నాయకుడు పొన్నం సుకేందర్, సామాజిక కార్యకర్త తకెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమాలే ఊపిరిగా పనిచేస్తున్న సిపిఐ... .. ఎమ్ ఎల్ సి నెల్లికంటి సత్యం



*నేరేడుచర్ల నవంబర్ 20 ప్రభాతవార్త*

స్వాతంత్ర పోరాటం నుండి రాష్ట్ర ఉద్యమం వరకు ప్రజా ఉద్యమాలు చేపడుతూ ఉద్యమాలే ఊపిరిగా సిపిఐ పార్టీ పనిచేస్తుందని ఎంఎల్ సి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారంసిపిఐ100వ వార్షికోత్సవాల ప్రచార జాత జిల్లాలో నేరేడుచర్లలో ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ గత 100 సంవత్సరాలుగా భారత దేశంలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న ఏకైక పార్టీ సిపిఐ అని స్వాతంత్ర పోరాటమైనా, తెలంగాణ సాయుధ పోవడమైనా, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమమైనా అన్ని ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజలకు అండగా నిలబడి బాధ్య తా యుతమైన పాత్ర పోషించిన పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు, అధికారం ఉన్నా లేకపోయినా ఓట్లతో సీట్లతో సంబంధం లేకుండా, రైతాంగ ఉద్య మాలు వ్యవసాయ ఉద్యమాలు విద్యార్థి ఉద్యమాలు యువజన ఉద్యమాలు మహిళా ఉద్యమాలు లాంటి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి వందేళ్లుగా దేశంలోని 29 రాష్ట్రాల్లో శాఖలు కలిగి ఉన్న ఏకైక పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నిరంకుశ నిజామును గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణాల త్యాగాలతో మూడు వేల గ్రామాలకు విముక్తి కలిగించి పది లక్షల ఎకరాల భూములు పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అని ఆనాటి సాయుధ పోరాటమే అనేక ఉద్యమాలకు నాంది అయిందని అనేకమంది వీరులకు జన్మనిచ్చిందని ప్రపంచానికి పోరాటం నేర్పింది తెలంగాణకమ్యూనిసు పార్టీఅనిఅన్నారు ,ఈ జాతాలో ఎం బాల నరసింహ బొమ్మగాని ప్రభాకర్ కురుమిద్దె శ్రీనివాస్ సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ధూళిపాళ ధనంజయ నాయుడు ఉస్తెల సృజన ఉస్తెలనా రాయ ణరెడ్డి ఉప్పుతల కోటమ్మ కత్తి శ్రీనివాసరెడ్డి రావుల సత్యం ఏ లక్షి చిలకరాజు శ్రీను కొమ్రరాజు వెంకట్ ముళ్ళ జానయ్య అవరారపు పున్నయ్య బెల్లంకొండ గోవింద్ గౌడ్ తిప్పన రామిరెడ్డి బొల్లం అశోక్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

## నేరేడుచర్లలో అమావాస్య అన్నదానం



*నేరేడుచర్ల నవంబర్ 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లో గురువారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సుమారు 600 మందికి అన్నదానం చేశారు, ఈ కార్యక్రమంలోరాచకొండ శ్రీనివాసరావు,కొత్త లక్ష్మణ్, ఊటుకూరి నటరాజు, కందిబండ శ్రీనివాసరావు, ఉప్పల పుల్లయ్య ,ఓరుగంటి గణేష్, చందా కిషన్, నీల రామ్మూర్తి, జగిని సురేష్ ,నీల శ్రీనివాసు ,పగిడిమర్రి వాసు ,బొడ్డు నాగేశ్వరరావు, గుంటూరు శ్రీనివాస్ ,పాలువాయి గోపాలకృష్ణ ,తడకమల్ల పరమేష్, పోతుగంటి సత్యనారాయణ, కామేశ్వరరావు, కుక్కడపు శ్రీనివాస్, కందిబండ రవి, అనిల్ గుప్తా, వీరవెల్లి శ్రీనివాస్ చక్క లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## వాలీబాల్ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 20, ప్రభాత వార్త:*



పట్టణం లోని వివియం (విజయ విద్యా మందిర్ ) పాఠ శాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు సంజయ్, నరేష్ లు భువనగిరి జిల్లా బొమ్మల రామా రం లో బుధవారం జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని మంచి అద్భుత ప్రదర్శన కనబ ర్చి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీ లకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు నరేష్, సంజయ్ వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి ని అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ గాలి సుందరి, ప్రధానోపాధ్యా యులు సిస్టర్ అనిత, ఉపాధ్యా య బృందం గురువారం పాఠశా లలో అభినందించారు

# నీళ్లు లేక అల్లాడుతున్న జనాలు




ఆలేరు, నవంబర్ 20 (ప్రభాతవార్త)
ఆలేరు మున్సిపాలిటీలోని 6వ వార్డు బహదూర్‌పేటలో ఉన్న సుదపద్ద కాలనీ ప్రజలు గత ఐదు రోజులుగా తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించలేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వార్డు సమస్యలపై అధికారుల దృష్టి లేకుండా పోయిందని, మున్సిపల్ పాలకవర్గం ముగిసిన తర్వాత ప్రజా ప్రతినిధులు లేకపోవడం, నియమించిన వార్డు అధికారి బదిలీపై వెళ్లిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని వారు వాపోయారు. తాగునీటి సమస్యను పరిష్కరించడానికి ఇప్పటికీ కొత్త వార్డు అధికారిని నియమించకపోవడం బాధాకరం అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే మున్సిపల్ కమిషనర్, కలెక్టర్ సమస్యను పరిష్కరించి కాలనీలో తాగునీటిని అందించే చర్యలు చేపట్టాలని నివాసితులు కోరుతున్నారు.

**....ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్...**



.నీళ్ల రాకపోవడం నిజమే. మిషన్ భగీరథ పైపులు పగిలిపోవడం వల్ల న ం ఎ. ం నిలిచిపోయింది. మరమ్మతులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే సమస్యను పూర్తిగా పరిష్కరిస్తాం అని తెలిపారు..

**.జెట్టా బాలనరయ్య బహదూర్ పెట..**



.ఐదు రోజుల నుండి మంచినీరు రాక చాలా ఇబ్బంది పడుతున్నామని అన్నారు. ప్రజా ప్రతి నిధులు లేక సమస్యలు ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని. అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మంచినీటి సమస్య వెంటనే తీర్చాలని కోరారు.

# పాతగుట్ట రోడ్డు బాధితులకు మద్దతుగా బిఆర్ఎస్ రాస్తారోకో.

## రోడ్డు బాధితులకు న్యాయం జరిగే వరకూ పెద్ద ఎత్తున ఉద్యమం.

యాదగిరిగుట్ట, నవంబర్ 20,ప్రభాతవార్త:
యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుట్ట రోడ్డు బాధితులకు న్యాయం జరిగే వరకూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బిఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ పార్టీ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి లు అన్నారు. పాత గుట్ట రోడ్డు బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వారికి మద్దతుగా గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని పాత గుట్ట చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రోడ్డు బాధితులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదగిరిగుట్ట పునర్నిర్మాణం జరిగిన సమయంలో రోడ్లు ఇండ్లు కోల్పోయిన వారికి తగిన నష్టపరిహారాన్ని అందించిన తర్వాతనే పున:నిర్మన కార్యక్రమాలను నిర్వహించారు,అదే తరహాలో ప్రస్తుతం పాత గుట్ట రోడ్డు బాధితులకు



కూడా తగిన నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందించాలని అన్నారు. పాతగుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా నష్టపరిహారంతోపాటు ఇల్లు కోల్పోయిన వారికి ఇండ్లు, ప్లాట్లు కోల్పోయిన వారికి ప్లాట్లు అందించడంతోపాటు వై టి డి ఏ పరిధిలో ని వారికి దుకాణాలు కేటాయించాలని డిమాండ్ చేశారు, రోడ్డు బాధితుల ఆవేదనను ఏమాత్రం పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని, అధికారులు రోడ్డు బాధితుల వాదన వినకుండా ముందుకెళ్లడం సరి అయినది కాదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు పాతగుట్ట రోడ్డు బాధితులకు న్యాయమైన నష్టపరిహారం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాన్ని మరింత పెద్ద ఎత్తున కొనసాగిస్తామని అన్నారు. ఈ సందర్భంగా సుమారు రెండు గంటలకు పైగా పాతగుట్ట చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ జాం ఏర్పడింది,దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించారు. అనంతరం వారిని రాస్తారోకో విరమింపజేశారు. ఈ రాస్తారోకోలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, నాయకులు దేవ పూజ అశోక్, ఆరె శ్రీధర్ గౌడ్, పేరబోయిన సత్యనారాయణ యాదవ్,గడ్డం చంద్రం, కల్వకులను సతీష్ బట్,కొన్యాల నరసిం హారెడ్డి,గంజి సూర్యనారాయణ,దండబోయిన వీరేష్ యాదవ్, ముక్కెర్ల శ్రీశైలం, గేదపాక క్రాంతి, పాండురాజు ఉప్పలయ్య, భక్త కన్నప్ప,బుడిగే సత్తయ్య,పబ్బాల సాయి, చిరంజీవి,బర్ల శివయ్య, ఎస్.కె నజీర్,కన్న రాజు, గడ్డమీది రాజాలు, బండ రామస్వామి, సర్దార్, తదితర నాయకులతోపాటు పాత గుట్ట రోడ్డు విస్తరణ బాధితులు కోకల రవీందర్, కంసాని స్వామి, దేవేందర్, కంసాని శేఖర్, కంసాని కాళీ,బాలకృష్ణ, రవి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి, నలుగురు అరెస్ట్

తుర్కపల్లి ,నవంబర్ 20 ప్రభాతవా



పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు .గురువారం తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ రూస్తాపురం గ్రామంలో గల ఒక ఓపెన్ ప్లేస్ లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను భూక్య భాస్కర్,,జిన్నా జహంగీర్, జిన్నా వెంకటేష్, జిన్నా నరసింహ లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4090 రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లు, రెండు సెట్ల పేకా ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

# బూరుగు ధర్మారెడ్డి మృతి.....

. రాజాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త :
రాజపేట మండ్నల రేణికుంట కు చెందిబిఆర్ఎస్ సీనియర్ నాయకులు బూరుగు ధర్మారెడ్డి గురువారం మరణించగా మృతదేహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించి రాజపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జలసాధన సమితి అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, కోఆపరేటివ్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, కోఆపరేటివ్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, రాజాపేట టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బెడిద వీరేశం, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేణిగుంట మాజీ సర్పంచ్ భాగ్యమ్మ నర్సిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రేణిగుంట వెంకటేశం, టిఆర్ఎస్ నాయకులు బూరుగు కరుణాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# అనుమానితునిపై పోలీసులు విచారణ

ఆలేరు, నవంబర్ 20,ప్రభాతవా



ఆలేరు ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో గురువారం ఒక కారువద్ద అనుమానాస్పదంగా ఉన్న యువకుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈవిషయమై ఆలేరు ఎస్ హెచ్ ఓ డి.యాలాద్రి తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ శివనగర్ కు చెందిన ఎ. మోహన్ అనే 27 సంవత్సరాల యువకుడు కొంతకాలంగా మానసిక ఆరోగ్యం బాగాలేక పోవడంతో ఇంట్లో చెప్పకుండా తిరుగుతున్నట్లు తెలిసిందన్నారు. ఇతనికి కారు దొంగతనం చేసేంత తెలివికూడా లేనట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. అనుమానితుడు మోహన్ తల్లితండ్రులను రప్పిస్తున్నామన్నారు. మరింత లోతుగా విచారణ చేసిన తర్వాత అవసరమైన పక్షంలో కేసులు నమోదు. చేస్తామన్నారు.






# గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



ఆలేరు, నవంబర్ 20, ప్రభాతవార్త
సామాజిక సేవలో భాగంగా సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘమిత్ర వ్యవస్థాపకుడు బోట్ల సంపత్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కంతుల శంకర్ లు మాట్లాడుతూ గర్భిణులకు సరైన పోషకాహారం అందితేనే ఆరోగ్యవంతమైన శిశువు పుడతాడని, అందుకోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.తమ సంస్థ భవిష్యత్తులో కూడా పిల్లల పోషకాహారం, మహిళల ఆరోగ్యం, వృద్ధుల సంక్షేమం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తుందని శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పిఆర్సిని వెంటనే ప్రకటించాలి

ఆలేరు, నవంబర్ 20, ప్రభాతవార్త



ప్రభుత్వం పి ఆర్ సి వెంటనే ప్రకటించాలని టీఎయూ టీ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన మండల సర్వ సభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ డిప్యూషన్లను నిలిపివేయడంతో పాటు ఉపాధ్యాయుల హక్కులను కాపాడే విధంగా ప్రభుత్వం వ్యవహరించాలని కోరారు.ఈ సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, కార్యదర్శి సయ్యద్, కోశాధికారి అంజయ్య, సహాధ్యక్షులు సత్యం, వి. సిద్ధేశ్వర టాప్రా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు, నాయకులు నరేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్



తుర్కపల్లి, నవంబర్ 20 ప్రభాతవా
త్తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జానయ్య తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు రిజిస్టర్ను పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే గోదాంలకు తరలించాలని అన్నారు.అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఒదిరమ్మ గృహాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి మహేందర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, రైతులు పాల్గొన్నారు

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతర పోరాటం

తిరుమలగిరి నవంబర్ 200 ప్రభాతవార్త

ఈనెల సూర్యాపేటలో జరిగే మహాసభకు అధిక సంఖ్యలో తరలిరావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మీ ౹ ౹ ౹ ౹ ౹ ౹ ౹ ్మ అన్నారు ఈ సందర్భంగా తిరుమలగిరి మండలంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించేది కేవలం సిఐటియే అని చెప్పారు ప్రపంచ కార్మికులను ఐక్యం చేసింది పని గంటలు తగ్గించింది వేతనాలు పెంపుపై పోరాడింది సిఐటియు యూనియన్ అని ఆమె అన్నారు, ఈ సమాజంలో శ్రమ దోపిడీ అంతం చేయడానికి నిరంతరం కార్పోరేట్ పెట్టుబడిదారులతో పోరాడుతున్నామని అన్నారు 1970లో ఏర్పడ్డ సిఐటియు నాటి నుండి నెట్ వరకు దేశంలో కార్మిక కర్షకవర్గ హక్కుల కోసం



అనేక పోరాటాలు చేశామని కేవలం అక్కులే కాకుండా రైతాంగ వ్యవసాయ కార్మిక పోరాటాలకు సంఘీభావంగా నిలబడుతుందని అన్నారు, ఈనెల 24. 25 తేదీలలో సూర్యాపేటలో జరిగే జిల్లా నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు కన్వీనర్ గా కొమ్ము సోమయ్య ఉపాధ్యక్షులుగా పి శ్రీనివాస్ కోశాధికారిగా కృష్ణ సహాయ కార్యదర్శిగా ఎల్లమ్మ మంజుల ఈ కార్యక్రమానికి అంగన్వాడి ట్రాన్స్పోర్ట్ హమాలీ మున్సిపల్ మిడ్ డే మిల్క్ ఇస్త్రీ షాప్ యూనియన్ రంగాల నుండి పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం



తిరుమలగిరి నవంబర్ 20 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని మామిడాల గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు పిల్లలు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఖైరున్నిసా బేగం గ్రామలలోని ప్రతి వర్గానికి బాల్య వివాహాల హానికారక ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు, పిల్లల భవిష్యత్‌పై కలిగే ప్రభావాలను గురించి అవగాహన కల్పించారు. చిన్నారుల విద్య, ఆరోగ్యం మరియు భద్రతను కాపాడటంలో సమాజం బాధ్యతను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరితో కలిసి బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు సమాజంలోని ప్రతి వ్యక్తి చిన్నారుల భవిష్యత్తు రక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థుల సహకారం అత్యంత కీలకమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా బాలల పరిరక్షణవిభాగం నుండి నాగులుమీరా, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది, సఖి సెంటర్ నుండి మహిళా!!!సాధికారత కేంద్రం నుండి చైతన్య, వినోద్ఐ సి డి ఎస్ టీచర్స్, రమాదేవి, సయుక్తంగా!!!కలిసి మరియు గ్రామల్లో క్షేత్రస్థాయి స్కూల్ టీచర్స్ ఆశాలు ప్రభుత్వ ప్రతినిధులు!!!సంబంధిత అధికారులు మరియు సిబ్బంది గ్రామంలో పర్యటించి, ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి అవగాహన పెంచారు ఈ కార్యక్రమంలో టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు మరియు వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# దానాలన్నింటిలో అన్నదానం గొప్పది

సూర్యాపేట టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త

:అమావాస్య తిథి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఎ రీజియన్ 6 వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంపటి రవితేజ, యామా సంతోష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానమెంతో గొప్పదని అన్నారు. అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు. ఎన్నో వేల జన్మలకు గానీ మానవజన్మ ప్రాప్తించదని, అటువంటి జన్మనిచ్చిన మన పూర్వీకులను గుర్తుంచుకుని ప్రార్థించాలని పేర్కొన్నారు. అమావాస్య తిథి రోజున పితృదేవతలకు పూజలు చేసి, వారిని



స్మరించుకోవడం అన్ని విధాలుగా శుభాలను చేకూరుస్తుందని అన్నారు. ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య, శ్రీభానుపురి సేవా బృందం శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలి

## అలరించిన ప్రముఖ మెజీషియన్ రామకృష్ణ మ్యాజిక్ షో

సూర్యాపేట టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త:



బాలల దినోత్సవం సందర్భంగాసూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్స్ నందు ప్రపంచ రికార్డు గ్రహీత, ప్రముఖ మెజీషియన్ రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ వెంకటలక్ష్మి ్మ హీరో షోరూం ఎండీ రావర్ల కమలాకర్ సహకారంతో ఏర్పాటు చేసిన మ్యాజిక్‌షో కార్యక్రమాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ పీవీసీ ఎండీ, సుధా బ్యాంకు ఛైర్మన్ మీలా మహదేవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ టీవీలకు, సెల్ ఫోన్ లకు విద్యార్థులు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విద్యార్థులు పెద్దల పట్ల గౌరవం, క్రమశిక్షణతో ఉండాలని అన్నారు. చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ప్రపంచ రికార్డు గ్రహీత ప్రముఖ మెజీషియన్ రామకృష్ణ మ్యాజిక్ షో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంకు వైస్ ఛైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, రావర్ల ఫౌండేషన్ ఛైర్మన్ రావర్ల కమలాకర్, ఇండేన్ గ్యాస్ అధినేత తోట శ్యాం ప్రసాద్, సీనియర్ అడ్వకేట్ కర్నాటి సుధాకర్, ... అదే ... 

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేత



నూతనకల్.. నవంబర్ 20 ప్రభాతవార్త.

.మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మండల అధికారులు ఎంపిక చేసిన అర్హత గల లబ్ధిదారులందరికీ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ గురువారం తిరుమలగిరిలోని వారి క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు సంతోషంతో మందుల సామేల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీత, ఎంపీఓ శశికళ, పంచాయితీ కార్యదర్శి వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ సుధీర్ రెడ్డి, నాయకులు పాల్వాయి రవి, దూదిగాం అంజయ్య, తొణుకునూరి వెంకన్న, గంగదారి శ్రీను, పాల్వాయి నాగార్జున, గంగాధరి పరుశురాం, నాగరాజు, పాల్వాయి శ్రీను, పాల్వాయి వీరస్వామి, రాజకుమార్, దిలీప్, మధు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త



# రాష్ట్రస్థాయి ఖోఖో కు ఎంపికైన తుంగతుర్తి గురుకుల విద్యార్థులు

తుంగతుర్తి . నవంబర్ 20. ప్రభాతవార్తాటీవల



భువనగిరిలో జరిగినటువంటి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్జీఎఫ్) ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అండర్ 17 ఖో ఖో విభాగంలో సూర్యాపేట జిల్లా ప్రథమ స్థానం సాధించింది. దీనిలో భాగంగా రాష్ట్రస్థాయికి తెలంగాణ గురుకుల పాఠశాల తుంగతుర్తి విద్యార్థులు ఠి.జీవన్, తీ.భరత్ లు ఎంపికయ్యారు. వీరిలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఖో ఖో కెప్టెన్ గా వ్యవహరించనున్న ఠి. జీవన్ ను,విద్యార్థులను అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ పి కృష్ణ , జి సోమని , వ్యాయామ ఉపాధ్యాయులు ఠి.కోటేష్, పి.మహేందర్ , ఉపాధ్యాయ బృందం ఉన్నారు

# ముసాయిదా ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు, సలహాలు ఉంటే ఇవ్వాలి



తుంగతుర్తి. నవంబర్ 20. ప్రభాతవార్తతెలంగాణ

రాష్ట్రంలో స్థానిక సంస్థల పోరుకు రంగం సిద్ధమవుతున్నట్లు గ్రామాల్లో వాతావరణ కనిపిస్తుంది. ఎన్నికల సన్నహాల్లో నిమగ్నమైన అధికార యంత్రాంగం పంచాయతీల వారీగా గ్రామాల్లో ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తున్నారు. అందులో భాగంగా గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఓటర్ల ముసాయిదా జాబితాను గ్రామ కార్యదర్శి వీరేందర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలోని ఓటర్ల జాబితాపై గ్రామస్తులకు ఏమైనా అభ్యంతరాలు సలహాలు ఉంటే ఇవ్వాలని కోరారు. గ్రామంలో 12 వార్డులకు గాను 3492 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1744, మహిళలు 1748 మంది ఓటర్లు ఉన్నట్టు తెలిపారు.

# రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

నూతనకల్..నవంబర్ 20 ప్రభాతవార్త..



. హైదరాబాద్ లోని బషీరాబాగ్ ప్రెస్ క్లబ్ లో ఈనెల 22న నిర్వహించే గీత పనివారల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర సదస్సు కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ గీత వృత్తిదారులకు ఇచ్చే పెన్షన్ ను వృత్తి పెన్షన్ గా 5 వేలకు పెంచి గీత పనివారల కుటుంబాలకు చెల్లించాల్సిన 13 కోట్ల ఎక్స్ గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇట్టి సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవ అతిథిగా మాజీ మంత్రి శ్రీనివాస్ సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి హాజరవుతారని తెలిపారు. గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు రామచంద్ర గౌడ్, వీరయ్య గౌడ్ వెంకన్న గౌడ్ రంగయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

# పుణ్యలింగేశ్వరస్వామి దర్శనంతో నా జీవితం ధన్యమైంది

ప్రముఖ సినీనటుడు డా. రాజేంద్ర ప్రసాద్

*చౌటుప్పల్, నవంబర్ 20 ప్రభాత వార్త..*

తాను ఎన్నో ఆలయాలు సందర్శించినప్పటికీ శ్రీ పుణ్యలింగేశ్వరా స్వామి ఆలయ దర్శనంతో తన జీవితాన్ని ధన్యం చేసుకున్నానని ప్రముఖ సినీనటులు, నట కిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ స్పష్టం చేసారు. గురువారం నాడు ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో వెలిసిన శ్రీ పుణ్యలింగేశ్వరస్వామి ఆలయాన్ని, అమ్మా నాన్న అనాథుల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. కార్తీక మాసం చివరి గురువారంపుణ్యలింగేశ్వర స్వామి క్షేత్రంలో పంచ మహా యాగాల పూర్ణహుతిని సమర్పించారు. ఆలయ వ్యవస్థాపకులు శంకర గురూజీ తో పాటు డా. రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా యాగాలను ముగించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇప్పటివరకు తాను ఎన్నో సినిమాల్లో



నటించానని, అయితే "ఆ నలుగురు" చిత్రం మాత్రమే తనకు ఎంతో తృప్తినిచ్చిందని, అలాగే ఒకే చోటా అన్ని లింగాలు ఉన్న శ్రీ పుణ్య లింగేశ్వరా స్వామి ఆలయ దర్శనం చేసుకోవడం అంతే తృప్తినిచ్చిందన్నారు. ఒకే చోటా మానవ సేవా, మాధవ సేవా ఈ పుణ్యక్షేత్రంలో జరగడం గొప్ప విషయమంటూ పుణ్యక్షేత్ర వ్యవస్థాపకులు శంకర గురూజీని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, పుణ్యక్షేత్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ వార్త

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇన్స్పెక్టర్ మన్మధకుమార్

*చౌటుప్పల్, నవంబర్ 20 ప్రభాతవార్త*

సైబర్ నేరాలు పెరుగుదల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ సూచించారు. గురువారం దండు మల్కాపురం గ్రామంలో ప్రజలకు పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ లోన్ ఆఫర్ల పేరుతో వచ్చే అపరిచిత కాల్స్‌ను నమ్మితే మోసపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే



1930 నంబర్‌ఆయనకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్ రెడ్డి తదితర పోలీసులు ఉన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*.తుంగతుర్తి. నవంబర 20. ప్రభాత వార్త..*

వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహిళ సాధికారిత కేంద్రం కో ఆర్డినేటర్ చైతన్య పిలుపునిచ్చారు.గురువారం !!తుంగతుర్తిమండలాలలోని గొట్టిపర్తి, రావుల పల్లి, గ్రామాలలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ ప్రతి వర్గానికి బాల్య వివాహాల వల్ల కలిగే హానికారక ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు, పిల్లల భవిష్యత్‌పై కలిగే ప్రభావాలను వివరించి అవగాహన కల్పించారు. చిన్నారుల విద్య, ఆరోగ్యం మరియు భద్రతను కాపాడటంలో తల్లిదండ్రుల బాధ్యతను వివరించారు. బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు.సమాజంలోని ప్రతి వ్యక్తి చిన్నారుల భవిష్యత్తు రక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చి గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు . బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థుల సహకారం అత్యంత కీలకమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నాగులుమీరా, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సఖి సెంటర్ మహిళా!!!సాధికారత కేద్రం వినోద్,ఐ సి డి ఎస్ టీచర్స్, రమాదేవి, ఐ సి డి ఎస్ సెక్టార్ సూపర్వైజర్స్ ఖైరున్నిసా బేగం, గ్రామాల్లో క్షేత్రస్థాయి స్కూల్ టీచర్స్ ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

*చౌటుప్పల్, నవంబర్ 20 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలకు చెందిన సుమారు 130 మంది విద్యార్థులకు గురువారం స్థానిక దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో డాక్టర్ సికీలంమెట్ల జయంత్ కుమార్, డాక్టర్ శివ ల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కిరణ్, రమాదేవి, దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ, జి వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న దానం

*చౌటుప్పల్, నవంబర్ 20 ప్రభాతవా*



చ్చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ బస్టాండ్ వద్ద గురువారం అమావాస్య ను పురస్కరించుకుని అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ హాజరై అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమావాస్య రోజున అన్న ప్రసాదం పంపిణీ చేయడం తన పూర్వజన్మ సుకృతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచికంటి భాస్కర్ గుప్తా, తడకమళ్ళ శ్రీను, దాచేపల్లి శ్రీనివాస్, రాజు , విజయ్, ఊర కృష్ణమూర్తి , నీలా రమేష్ , సముద్రాల సత్యనారాయణ, గోరంటి నరసింహారాజు, జి వెంకన్న, శోభన్ బాబు, అశోక్, తోట యాదయ్య, సాయి, వందనం చంద్రయ్య, సూర్యనారాయణ దాచేపల్లి సుధాకర్, కృష్ణ , సింగిరికొండ శ్రీను, దాచేపల్లి రఘు, ఉర రవి, కాంశెట్టి వెంకన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ను వేగవంతం చేయాలి

*మోతె నవంబర్ 20 ప్రభాత వార్త..*



ధాన్యం కొనుగోళ్లను వేగవంతంచేయాలని అడిషనల్ డిఆర్డిఓ శిరీష అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని మామిళ్ళగూడెం గ్రామం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆమె పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు .మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వేగవంతంగా కాంటాలు వేసి త్వరత్వరగా మిల్లులకి ఎగుమతి చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఏపీవో నగేష్,సి సి విజయలక్ష్మి ్మ, వివో ఏ సరిత, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

# భూ కుంభకోణానికి పాల్పడడం వల్లనే బీఆర్ఎస్ నేతల అరెస్టు

*చౌటుప్పల్, నవంబర్ 20 ప్రభాతవార్త*

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని పలువురు ఆ పార్టీ నాయకులు భూ కుంభకోణాలకు పాల్పడినట్లుగా చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆరోదించారు. చౌటుప్పల్ పట్టణంలోని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్ లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో సుమారు 12 కోట్ల విలువైన ఏ 3.05 గుంటల భూమి కుంభకోణానికి పాల్పడిన మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ తో పాటు మరో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేయడంతో వారు చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీపై, తమ పార్టీ నియోజకవర్గం నాయకులు పబ్బు రాజు గౌడ్ పై బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వారు చేసిన ఆరోపణలలో ఏమాత్రం నిజం లేదని ఇంద్రసేనారెడ్డి ఖండించారు. నిజాయితీలకు మారుపేరుగా పనిచేస్తున్న తమ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులుగా తాము ఎటువంటి తప్పులను చేయమని,



ఎవరు తప్పులు చేసిన సహించమని వారు స్పష్టం చేశారు. తప్పులు చేసిన ప్రతి ఒక్కరు శిక్ష అనుభవించక తప్పదన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్నంత మాత్రాన తాము ఎవరిపై కక్ష సాధింపులకు పాల్పడమని, భూ కుంభకోణాలపై అధికారులే విచారణ జరిపి వాస్తవాలను గుర్తించాకే అన్ని ఆధారాలతో భూ కుంభకోణాలకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని ఇంద్రసేనారెడ్డి తెలిపారు. నిందితులను అరెస్టు చేయడానికి తమ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, నేరం ఎవరు చేసిన చట్టం దృష్టిలో అందరూ సమానమేనని ఆకుల తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు గుండు మల్లయ్య, ఎండి హన్ను, గుర్రం కొండయ్య, వరకాంతం జంగారెడ్డి, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బాబా షరీఫ్, అర్థ వెంకట్ రెడ్డి, కంచరకుంట్ల రాంరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మిర్చి పంటపై రైతులకు అవగాహన సదస్సు

*మోతె .. నవంబర్ 20 ప్రభాతవార్త..*



మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామంలో మన గ్రోమోర్ వారి ఆధ్వర్యంలో గురువారం మిర్చి పంటపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కోరమండల్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ కుమార్ రాజు మిర్చి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మార్కెటింగ్ మేనేజరూ తిరుపతి రెడ్డి, గ్రోమోర్ మేనేజర్ రవి గౌడ్, గ్రోమోర్ ఫీల్డ్ ఆఫీసర్ సురేష్, అంబేద్కర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం మండలంలో టిపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

*జాజిరెడ్డిగూడెం నవంబర్20 (ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం మండలంలో టిపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాపర్తి రామ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, జిల్లా నాయకులు పోతురాజు నర్సయ్య, మండల శాఖ అధ్యక్షులు పూసపల్లి మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి దారం నాగరాజు, నాయకులు డబ్బేటి యాదగిరి, వడ్డకొండ యాదగిరి, రాజుల బిక్షం, చిత్తలూరు శ్రీరాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాపర్తి రామ నర్సయ్య మాట్లాడుతూ




రాష్ట్రంలోని సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రిటైర్డ్ అయిన ఉద్యోగుల పెండింగ్ బెనిఫిట్స్ ను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డి.ఏలను వెంటనే విడుదల చేయాలని, పి.ఆర్.సి అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కుల కోసం టిపిటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం

*తిరుమలగిరి నవంబర్ 20 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదవాన్ని అన్ని విధాలుగా ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9వ తారీకు కు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించాలని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమం ప్రతి ఒక్కరికి తెలిసేలా వివరించాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఎన్నడూ చేయలేని అభివృద్ధి పనులను రెండు సంవత్సరాలలో జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుందని గతంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని ఆయన చెప్పారు 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కు గ్యాస్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తోపాటు ఏకకాలంలో 2 లక్షలు రుణమాఫీ చేసిన ప్రభుత్వం అంటే కాంగ్రెస్సే అని గుర్తు చేశారు. త్వరలోనే నాగారంలో కూడా శంకుస్థాపన చేస్తామని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ లింగయ్య సమరారెడ్డి సుధాకర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి నిమ్మల గొట్టి జోజి నర్సి రెడ్డి లక్ష్మీ ృ నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రెస్ ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య బత్తుల శ్రీనివాస్ కడియం పరమేశ్వర్ జిమిలాల్ అబ్బాస్ ఒంగోలు దానయ్య కిస్తూ నాయక్ మహారాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పై ఈ ఫార్ములా రేస్.. కేసు లో సిబిఐ కి గవర్నర్ అనుమతి ఇవ్వడం ప్రభుత్వ కుట్ర లో భాగమే

*తుంగతుర్తి. నవంబర్ 20. ప్రభాతవార్త హైదరాబాద్*

బ్రాండ్ ఇమేజ్ ను ఇతర దేశాలకు విస్తరించే సదుద్దేశ్యం తో ఈ ఫార్ములా రేస్. గేమ్ ను హైదరాబాద్ లో అంతర్జాతీయ స్థాయి లో మన రాష్ట్రానికి పేరు తెచ్చి పెట్టె విధంగా గత ప్రభుత్వం లో కేటీఆర్ఒక హిట్ మినిస్టర్ గా భాధ్యత వహించి నిర్వహించడం జరిగిందనీ బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్యఅన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ తరువాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్ని ఎలాగైనా కేటీఆర్ ను అరెస్ట్ చేసి పోలీస్ విచారణ చేపట్టి ఏమి చేయలేక సిబిఐ కి అప్పగించిన విచారణ ఏమి తేలక పోవడం తో గవర్నర్ అనుమతి తీసుకొని అరెస్ట్ చేయాలని ప్రభుత్వం సిబిఐ ద్వారా పునుకోవ దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అరెస్ట్ చేసినట్లయితే ఇది కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన కుట్రగా భావించి ప్రజల తిరుబాటు కు గురికావాల్సి వస్తదని బీజేపీ.. కాంగ్రెస్.. నాయకులకు హెచ్చరిక చేస్తున్నామని అన్నారు.గవర్నర్ ఇచ్చిన అనుమతిని వెనక్కి తీసుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ ద్వారా కేటీఆర్ ను అరెస్ట్ చేయించాలనే ప్రయత్నాన్ని విరామించుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ,రమేష్ ,వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

*తిరుమలగిరి నవంబర్ ప్రభాతవార్త*



నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా సిఎం సహాయనిది అండగా నిలుస్తుందని పార్టీ పాముల గ్రామానికి చెందిన పూల రమేష్ అన్నారు మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన శ్యామల రాధకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) 25,000/ రూపాయల చెక్కుని కోల రమేష్ గౌడ్ చేతుల మీదగా అందజేసారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాటిపాముల గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సారధ్యంలో నియోజకవర్గ ప్రజలు ఏ ఆపద ఉన్న పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పయ్యాముల మధు పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అర్వపల్లి-తుంగతుర్తి ప్రాంత ప్రజలకు శుభవార్త

### . హైదరాబాదుకు నూతన బస్సు సర్వీస్ ప్రారంభం

*జాజిరెడ్డిగూడెం నవంబర్20 (ప్రభాత వార్త)*

అర్వపల్లి, తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం ప్రాంత ప్రజలకు ఆర్టీసీ శుభవార్త అందించింది. ఈ ప్రాంతాల మీదుగా ప్రతిరోజు నేరుగా హైదరాబాదుకు ఎలక్ట్రిక్ ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీస్‌ను ప్రారంభించింది.ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుంచి సూర్యాపేట ఆర్టీసీ డిపోకు చెందిన ఎలక్ట్రిక్ ఎక్స్‌ప్రెస్ బస్సు బయలుదేరుతుంది. వెలుగుపల్లి మీదుగా 5:20 గంటలకు అర్వపల్లికి చేరుతుంది. అక్కడి నుంచి జాజిరెడ్డిగూడెం!!మూసి నది!!నకిరేకల్ మార్గంగా ప్రయాణించి రాత్రి 8:30 గంటలకు హైదరాబాదు మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) కు చేరుతుంది.తిరుగు ప్రయాణంగా మరుసటి రోజు ఉదయం 5:00 గంటలకు ఎంజీబీఎస్ నుంచి బయలుదేరి, ఇదే మార్గంలో ప్రయాణిస్తూ ఉదయం



9:00 గంటలకు అర్వపల్లి, 9:30 గంటలకు తుంగతుర్తి చేరుతుంది. ఈ కొత్త బస్సు సర్వీసు ప్రారంభంతో ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అర్వపల్లి గ్రామ ప్రజలు, స్థానిక ప్రయాణికులు ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ఏఐసీసీ సెక్రటరీకి కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు



జాజిరెడ్డిగూడెం నవంబర్ 20(ప్రభాత వార్త)హైదరాబాద్ గాంధీ భవన్‌లో నూతన ఏఐసీసీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ సచిన్ సావంత్ గారిని జాజిరెడ్డిగూడెం మండలానికి చెందిన తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బోయ ్పలపల్లి రేఖ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సచిన్ సావంత్ గారి పదవీ స్వీకరణ అనంతరం హైదరాబాద్‌కు తొలి పర్యటనగా వచ్చిన ఈ సందర్భంలో రేఖ మాట్లాడుతూ పార్టీ బలోపేతం, నాయకత్వ అభివృద్ధి, ప్రజా సమస్యలకు పరిష్కారం దొరికేలా పనిచేసే నేతగా ఆయన ముందుకు సాగుతారని అభిప్రాయపడ్డారు.సచిన్ సావంత్ గారి నియామకం తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యకలాపాల విస్తరణకు ఆయన సంపూర్ణ సహకారం అందిస్తారని రేఖ నమ్మకం వ్యక్తం చేశారు.

## ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి పెద్దపీట

### ఎమ్మెల్యే మందుల సామేల్

*నాగారం నవంబర్ 20*



తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేశారని తుంగతుర్తి నియోజక వర్గ శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. గురువారం నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో 20 లక్షలతో మంజూరైన హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని గ్రామాలలో హెల్త్ సబ్ సెంటర్లు నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ప్రజా పాలన ద్వారా ప్రజలకు ఉచిత విద్య వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవడం ముఖ్యమంత్రి కి పేద ప్రజలపై ఉన్న ప్రేమకి నిదర్శనమని కొనియాడారు.అనంతరం స్థలదాత పాక లింగమల్లు సౌందర్య దంపతులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ డి ఈ ఈ బాబు రావు పల్లె దవాఖాన వైద్యాధికారి హర్షవర్ధన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆకుల బుచ్చిబాబు మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ మల్లేష్ దేవరకొండ మల్లయ్య కన్నెబోయిన వెంకటబిక్షం పానుగంటి నరసింహారెడ్డి బెల్లి సైదులు గైగుళ్ళ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

నాగారం నవంబర్ 20 ప్రభాత వార్త. నాగారం మండల కేంద్రంలో ఎఫ్పీవో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం కలెక్టర్ తేజస్ నందలా ల్ పవర్ సందర్శించారు ఈ సందర్భంగా రైతులను కొనుగోలు కేంద్రంలో కాంటాలు వేగంగా నిర్వహిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు అనంతరం మాట్లాడుతూ వేగంగా కాంటాలు నిర్వహిస్తున్నందుకు సెంటర్ నిర్వాహకులను అభినందించారు చివరి గింజ వరకు కొంటామని రైతులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఆర్డీవో వేణుమాధవ్ తాసిల్దార్ హరి కిషోర్ శర్మ వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ ఎఫ్పీవో మంగ దు ద్ద దశరథ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన

*తుంగతుర్తి . నవంబర్ 20. ప్రభాతవార్త.*

భారతదేశ నిర్మాణం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నషాముక్త్ భారత్ అభియాన్ ప్రారంభించి నేటికి ఐదు సంవత్సరాలు పూర్తి అయిందని సిఐ నరసింహారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు . మొదటగా విద్యార్థులచే మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాలను డ్రగ్స్ ని నిర్మూలించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలుపుతూ అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రజిత ఎస్సై రుద్ర క్రాంత్ కుమార్ సిబ్బంది కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ రహదారికి మోక్షం ఎప్పుడో

.రాకపోకలకు తప్పని తిప్పలు

.పట్టించుకోని అధికారులు..

*..మోతె నవంబర్ 21 ప్రభాత వార్త..*

.మండలము లోని హుస్సేన్ బాద్ గ్రామంలోని వైకుంఠ ధామం నుండి గండ్ల చెరువు వరకు సుమారు మూడు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ డొంక రహదారి గత కొన్ని సంవత్సరాలు నుండి అస్తవ్యస్తంగా ఉంది. ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో దుర్గాదేవి చెరువు నిండి అలుగు పారడం తో రైతులు,పశువులు అలుగు నీటిలో నుండే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది .ముఖ్యంగా ఉదయం,సాయంత్రం పొలాలకు వెళ్లే రైతులు, మహిళలు తడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో సుమారు 150 మంది రైతు కుటుంబాలు ప్రతిరోజూ ప్రయాణం సాగిస్తున్నారు. గ్రామ ప్రజలు పలుమార్లు ప్రభుత్వాధికారులు,రాజకీయ నాయకులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని, ఎన్నికల సమయంలో నాయకులు ప్రజలకు హామీలు ఇస్తున్నా,నిధులు మంజూరు చేయడం లేదని గ్రామ ప్రజలు



వాపోతున్నారు.స్వయంగా ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వివరించిన ఇప్పటివరకు పరిష్కారం కావడం లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ముత్యాలమ్మ గుడికి,బతుకమ్మ కార్యక్రమాలకు, వెళ్లే వారు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ఈ డొంక రహదారి గుండా వెళ్లేందుకు చెరువు అలుగు వద్ద కల్వర్టు నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేసి ప్రజల రాకపోకలకు కలుగుతున్న ఇబ్బందులు తొలగించాలని స్థానిక ఎమ్మెల్యే ని గ్రామ ప్రజలు కోరుతున్నారు...

# నాగారం మండలం లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

. తహసిల్దార్ కార్యాలయ స్థల పరిశీలన ఆరోగ్య కేంద్రం ను పాఠశాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

*నాగారం నవంబర్ 20 ప్రభాత వార్త.*

నాగారం మండల పరిధిలో గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నాగారం బంగ్లాలో తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగుల వివరాలను వారికి అందిస్తున్న వైద్య గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు తప్పక అవగాహన కల్పించాలన్నారు.సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గంటల సబ్జెక్టులో కోఆర్డినేట్ జామెంట్రీ అభ్యాసంనకు సంబంధించిన బిందువులు ఇచ్చి విద్యార్థులచే డిజిటల్ బోర్డుపై గ్రాఫ్ గీయించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి పరీక్షల్లో ఊరి శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు




అధిరోహించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థిని విద్యార్థులకు నాన్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. ఆగ్రో ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తేమశాతం రికార్డులను పరిశీలించారు. మ్యాచార్ రాగానే వెంటనే కాంటాలు వేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులతో మాట్లాడి ఎకరానికి ఎంత ధాన్యం దిగుబడి అవుతుందని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్డిఓ వేణుమాధవ్ తహసిల్దార్ హరి కిషోర్ శర్మ వైద్యాధికారి నాగరాజు మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వర్ సీనియర్ అసిస్టెంట్ షఫీ ఆస్పత్రి సిబ్బంది ఉపాధ్యాయులు సెంటర్ నిర్వాహకులు దశరథ రైతులు తదితరులు ఉన్నారు.

# గణితం, పిజిక్స్ ఫార్ములాలు అడిగి విద్యార్థులను ప్రోత్సహించిన కలెక్టర్

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త*

:జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం జిల్లా కేంద్రంలోని భగాయత్ జెడ్పీ హై స్కూల్‌ను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై, ఉపాధ్యాయుడిగా తరగతి గదిలోకి వెళ్లి గణితం పాఠాలు బోధించడంతోపాటు పిజిక్స్‌లోని ముఖ్యమైన ఫార్ములాలను అడిగి విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, ముఖ్యంగా పదవ తరగతిలో చదువుతున్న వారి వివరాలు తెలుసుకున్నారు. రోజూ పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి కారణాలు తెలుసుకుని, వారి హాజరు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఉపాధ్యాయులు వార్షిక పరీక్షల వరకు అనవసర సెలవులు లేకుండా ప్రతిరోజూ పాఠశాలకు హాజరై, 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం వైపు విద్యార్థులను నడిపించాలని కలెక్టర్ ఆదేశించారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాదికూడా జిల్లా పదవ తరగతి ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఇప్పటి నుంచే ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.విద్యార్థులు



రోజూ శ్రద్ధగా చదువుకోవడం, ఏ సబ్జెక్టులోనైనా సందేహాలు ఉంటే వెంటనే ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జీవితంలో లక్ష్యాన్ని నిర్ణయించుకుని, దాని సాధన కోసం క్రమశిక్షణతో కృషి చేయాలని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు.అనంతరం మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేసి, వంటశాలలో కారం, పసుపు, చింతపండు వంటి వంటసామగ్రి నాణ్యత సరిగా లేదని అభిప్రాయపడి, వెంటనే వాటిని మార్చాలని సూచించారు. పాఠశాలలో నిలిచిపోయిన నిర్మాణ పనులను పరిశీలించి, పనులను వెంటనే పునఃప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ ఏఈ నిఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక గ్రీవెన్స్‌కు వినతుల వెల్లుసమస్యల పరిష్కారంపై కలెక్టర్ ఫోకస్


*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

జిల్లా కేంద్ర కలెక్టర్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజావాణిగ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన వందలాది మంది తమ వినతులను స్వయంగా జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు కుఅందజేశారు.ప్రజల పిటిషన్లు స్వీకరిస్తూ కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించడం మా లక్ష్యం, ప్రజల నుంచి డబ్బులు దోచుకునే దళారులకు గట్టిగా చెక్ పెట్టడానికే ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.గ్రామాల,మండలాల,పట్టణాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా స్వీకరించి, సంబంధిత శాఖాధికారులకు వెంటనే దిశానిర్దేశాలు ఇచ్చారు.భూమి వివాదాలు, రేషన్, పెన్షన్లు, ధరణి, విద్యుత్, సంక్షేమ పథకాలు, దివ్యాంగుల సమస్యలు, హౌసింగ్, బిల్డింగ్ అనంవంతులం తదితర అంశాలపై ఎక్కువ వినతులు వచ్చాయి ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ:ప్రజలకు ఎక్కడైనా తిరగకుండా, దళారుల వద్దకు వెళ్లకుండా నేరుగా ప్రభుత్వానికి సమస్యలు చెప్పుకునే వేదికగానే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.వారంలో రెండు రోజులు ప్రత్యేకంగా ప్రజావాణి నిర్వహించి సమస్యలు వెంటనే పరిష్కరించడమే లక్ష్యం అని చెప్పారు.ఏ శాఖలోనైనా పెండింగ్ సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించకపోతే సంబంధిత అధికారులపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ప్రజల సౌలభ్యం కోసం కలెక్టర్ ఛాంబరులోనే ముఖాముఖీగా ప్రజలతో మాట్లాడి సమస్యలను అర్థం చేసుకుంటున్నట్లు అధికారులు వివరించారు.జిల్లా ప్రజలు ఈ వేదికను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.



# నేటి నుంచి హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 20 (ప్రభాత వార్త)*



అర్వపల్లి దర్గా వద్ద హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా వార్షిక ఉర్సు ఉత్సవాలు నేటి నుంచి (శుక్రవారం) భక్తుల సందోహంతో ఉత్సాహంగా ప్రారంభం కానున్నాయి. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ దర్గా వద్ద ముస్లింలతో పాటు ఇతర మతాలకు చెందిన ప్రజలు కూడా ప్రతి సంవత్సరం లాగానే పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శనం చేసుకోనున్నారు.ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఉర్సు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, గంధోత్సవం, సందల్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అర్వపల్లి పోలీస్ స్టేషన్ నుంచి దర్గా వరకు సంప్రదాయ పద్ధతిలో కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. దర్గా పక్కనే ఉన్న పురాతన బావి నీటికి ఉన్న ఔషధ గుణాలపై భక్తులు విశ్వాసం ఉంచడం ఈ పవిత్ర స్థలానికి ప్రత్యేకతను తెచ్చిపెట్టింది. భక్తుల కోరికలు తీర్చే దర్గాగా రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.నిజాం కాలంలో వెలిసిన బాబా దర్గాను వెలికితీసి, సబ్బండా వర్గాల 'కొంగు బంగారం'గా వెలుగొందేలా చేసిన కీర్తిశేషులు మాజీ సబ్ఇన్స్పెక్టర్ మొహ్మద్ హమీద్. ఆయన అనంతరం ఈ సేవలను ఆయన కుమారులు మొహ్మద్ హుస్సేన్ మరియు సోదరులు కొనసాగిస్తూ దర్గా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు.అదే విధంగా ముజవారి సయ్యద్ అలీ, వక్ఫ్ బోర్డు చైర్మన్ మొహమ్మద్ ఆధ్వర్యంలో ఉర్సు ను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. శాంతి భద్రతల విషయంలో డిఎస్పీ పార్థసారధి ఆధ్వర్యంలో సిఐ నాగేశ్వర్, అర్వపల్లి ఎస్ఐ సైదులు ప్రత్యేక శ్రద్ధతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్, పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొననున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పక్కడబందిగా పూర్తి చేసింది.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## మన ఊరు మనబడి గదుల నిర్మాణానికి నిధుల కొరత.. . పైసా కూడా మంజూరీ కాకపోవడంతో అప్పులపలై అవస్థలు పడుతున్న కాంట్రాక్టర్లు.

*రాజాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త :*



మన ఊరు మన బడి కార్యక్రమంలో నిర్మించిన తరగతి గదులు అసంపూర్తిగా ఉండడంతోపాటు ఒక్క రూపాయి కూడా డబ్బులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్లు అనేక అవస్థలు పడుతున్నారు. రాజపేట మండలంలోని చల్లూరు, రఘునాథపురం, రాజపేట ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా సుమారు 40 లక్షల రూపాయలతో రెండు తరగతి గదులు ఒక డైనింగ్ హాల్ నిర్మించాల్సి వుంది. 2023 24 విద్యా సంవత్సరంలో ఇట్టి నిధులు మంజూరి కావడంతో కాంట్రాక్టర్లు దాదాపు సగం వరకు నిర్మాణం చేపట్టారు. ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు కాకపోవడంతో డబ్బుల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వ ఉన్నతాధికారుల వద్దకు సంబంధిత మంత్రిత్వ శాఖ వారి ని కూడా కలిసి తమ గోడును వినతి పత్రం ద్వారా అందజేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని బాధిత కాంట్రాక్టర్లు చెబుతున్నారు. విషయాన్ని కొందరు అధికారులు దాటవేస్తుండగా మరికొందరు డబ్బులు మంజూరి అవుతాయని చెబుతూ వాయిదాలు వేస్తున్నారని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. మన ఊరు మనబడి లక్ష్యం నెరవేరకపోగా, కాంట్రాక్టర్లు ఆర్థికంగా నష్టపోయారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

## గోశాలలో అంగరంగ వైభవంగా కళ్యాణం

*యాదగిరిగుట్ట, నవంబర్ 20,ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట దేవస్థానం గోశాలలో తులసీ దామోదర కల్యాణం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రత కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు అక్కడ జరిగిన వివిధ పూజలో పాల్గొన్నారు, అలాగే అందరితో కలిసి వనభోజనంచేసారు. గత సంవత్సరం గోశాలలో ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం లో మొక్కలు నాట్టడం జరిగింది. ఆ నాటి నుంచి వాటి పెంపకం, పూర్తి బాధ్యతను ఎస్పీఎఫ్ డిపార్ట్మెంట్ పర్యవేక్షి స్తోంది. అలాగే కార్యక్రమం అనంతరం వనమహోత్సవానికి ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో మరిన్ని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , ఈ ఓ వెంకట్రావ్, ఎస్పీఎఫ్ కమాండెంట్ ఎన్ శ్రీనాథ్ ,ఏసీపీ శ్రీనివాస నాయుడు, సీఎస్ఓ కే శేషగిరి రావు, ఆలయ సిబ్బంది, ఎస్పీఎఫ్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హలో మత్స్యకారు ..చలో కరీంనగర్ ను విజయవంతం చేయాలి..



*హుజూర్ నగర్ రూరల్ ,నవంబర్ 20, ప్రభాతవార్త*

నవంబర్ 25 ,26 ,27 తేదీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరగబోయే తెలంగాణ మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలకుఅధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొని విజయవంతం చేయాలని మత్స్య కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ పిలుపునిచ్చారు. గురువారం హుజూర్ నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలో మత్స్యశాఖ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే బడ్జెట్లో మత్స్య వృత్తి రక్షణ మత్స్యకారుల సంక్షేమానికి రూ 5000 కోట్లు కేటాయించే విధంగా ప్రభుత్వాల పై ఒత్తిడి తేవాలన్నారు. నేటికీ తెలంగాణ రాష్ట్రంలో మత్స్యవృత్తి పై ఆధారపడి పది లక్షల మత్స్యకారుల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయన్నారు. మత్స్యకారుల జీవిత భద్రతకు 20లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలని, జలవనరులను కాపాడుకోవడానికి ఈ రాష్ట్ర మహాసభలలో అనేక తీర్మానాలు చేసి, భవిష్యత్ కార్యచరణ రూపొందించు కోబడుతుందని, కావునా పెద్దఎత్తున మత్స్య కార్మికులు పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమం లో తేనె ధనయ, జిట్టబోయిన నాగేశ్వరరావు, తేనె కొండయ్య ,చిన్న సైదులు , ఎంకయ్య ,సీతారాములు, కోటేష్ , సైదులు, లింగమ్మ ,సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డి అకాల మరణం బాధాకరం: మహేందర్ రెడ్డి

*రాజాపేట, నవంబర్ 20 , ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉద్యమ నేత బూరుగు ధర్మారెడ్డి అకాల మరణం బాధాకరమని డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం ధర్మారెడ్డి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ మాట్లాడారు. స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేశాడని, ఆయన పోరాట స్ఫూర్తి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.

## ఆర్యవైశ్యులచే అమావాస్య అన్నదానం



*రాజాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రంలో రఘునాథపురం గ్రామంలో ఆర్యవైశ్యులచే గురువారం అమావాస్య అన్నదాన కార్యక్రమం జరిగింది. పెద్దల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. శ్రీ పుల్లూరు అనంతలక్ష్మి ్మ ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు శాశ్వత బియ్యం దాత కు నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, పుల్లూరు శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, బెజుగం రాజేశ్వర్, నాల్ల శేఖర్, బుడమ్మ సత్యనారాయణ, ఇమ్మడి శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, గంగిశెట్టి రాజు, మార్త జగదీశ్వర్, బెజుగం చంద్రశేఖర్, సింగారం పెంటయ్య, రావి శంకర్, ఉప్పల రమేష్ తదితరులున్నారు. రఘునాథపురం ఆర్యవైశ్య భవనం వద్ద పెద్దల జ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ జరిగింది. అన్నప్రసాద ,బియ్యం ,దాత రాఘవాపురం కు చెందిన ప్రొద్దుటూరు రమేష్ లక్ష్మీ ్మ దంపతులు, కూరగాయలు పెరుగు దాత చెట్లపల్లి శ్రీధర్ మంజుల ను నిర్వాహకులు ప్రజలు అభినందించారు. గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



*తుర్కపల్లి, నవంబర్ 20 ప్రభాతవా*

త్తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన ధ్యాన బోయిన నర్సమ్మ ఇటీవల మరణించడంతో కామ్రేడ్ ఎరకల కుమారస్వామి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కే ఏ కె ఎస్ జి ఫౌండేషన్ చైర్మన్ ఎరుకల వెంకటేష్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేవరుప్పల బాలయ్య, ధ్యాన బోయిన బొందయ్య, జేరిపోతుల చంద్రయ్య, గాజె మల్లేష్, ధ్యాన బోయిన మల్లేష్ ,ధ్యాన బోయిన అచ్చయ్య, పోచయ్య, గొప్ప కొండలరెడ్డి, ప్రవీణ్, నరేష్ ,సత్తయ్య ,నరసయ్య, కిష్టయ్య, ఆంజనేయులు, వెంకటేష్, కరుణాకర్ పాల్గొన్నారు

## నూతన తహసిల్దార్‌కు సన్మానం



*తుర్కపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా వచ్చినటువంటి తహసిల్దార్ జలజా కుమారి ని లంబడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ ,సుధాకర్ నాయక్, నరేందర్ నాయక్, మోహన్ బాబు నాయక్ ,నవీన్ నాయక్, మహేందర్ నాయక్, కృష్ణా నాయక్, చింటూ నాయక్ పాల్గొన్నారు

## 50 కిలోల బియ్యం అందచేత



*రాజాపేట, నవంబర్ 20 ప్రభాతవార్త :*

రాజపేట మండలం లోని చల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన వర్కల మల్లేశం కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బియ్యం అందచేశారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాజపేట మండల అధ్యక్షులు బొంత సుధాకర్, మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య, మాజీ ఎంపిటిసి బడే నర్సింగరావు, మునిగడప కనకయ్య, గడమల యదేందర్, శాగ నవీన్ కొండపాక మధు, బొడ్డు సురేష్ సితారపు మహేందర్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నంగునూరు మని గౌడ్, గుజ్జుక ఉపేందర్, కె. నరసింహ, కొంగరి స్వామి, వర్కల ఐలయ్య, వర్కల నరసింహులు, దొంతుల నర్సింహా, దొంతుల శంకర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కరాటే బెల్టు ల పరీక్షల నిర్వహణ



*రాజాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త :*

రాజాపేటలోని మాంటిస్సోరి స్కూల్ లో కరాటే బెల్ట్ పరీక్షలు గురువారం విజయవంతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు తెలుపు బెల్ట్ నుంచి పసుపు బెల్ట్, పసుపు బెల్ట్ నుంచి ఓరెంజ్ బెల్ట్‌లకు ప్రమోషన్ పొందారు. విద్యార్థుల క్రమశిక్షణ, కష్టపడి సాధన చేసిన తీరు అందరి ప్రశంసలను అందుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు స్కూల్ నిర్వహణను అభినందిస్తూ, పిల్లల్లో స్వీయరక్షణ నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కూడా విద్యార్థుల ప్రతిభను మెచ్చుకుని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమం ఇన్‌స్ట్రక్టర్లు ఇచ్చిన ప్రేరణాత్మక సందేశాలతో ముగిసింది.

## వెంచర్ పై కలెక్టర్ ఫిర్యాదు

*రాజాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త :*

రాజపేట మండలం బొందుగుల గ్రామ రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేసిన వెంచర్ పై గ్రామస్తులు గురువారం కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. యుఎస్ఎమ్ మై సిటీ వెంచర్ వారు 141,142 సర్వే నెంబర్లలో సుమారు 200 ఎకరాల భూమిని కొనుగోలు చేయగా, ఆ వెంచరు కు జనగాం జిల్లా సరిహద్దు నక్షబాట గ్రామం నుంచి ఉండగా ఖబ్జా చేసుకుని ప్లాట్లు చేసి అమ్ముతున్నారని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రైతులను, గీత కార్మికులను, గ్రామస్తులను ఆ నక్షబాట వెంట వెళ్లకుండా వెంచర్ సిబ్బంది అడ్డుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేస్తూ ప్లాట్లు అమ్ముతున్న వెంచర్ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

*రాజాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త :*



మండలంలోని పాముకుంట గ్రామానికి చెందిన కాకల్ల నవీన్ కుమార్ గురువారం పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. దుప్పట్లు పంపిణీ చేసిన నవీన్ కుమార్ ను గ్రామస్తులు అభినందించారు.

# సెల్ఫోన్లను పక్కనపెట్టి పుస్తకాలపై దృష్టి సారించాలి : కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ నవంబర్ 20 ప్రభాతవార్త*

: జాతీయ గ్రంథాలయ వారోత్స వాల ముగింపు సమావేశం లో భాగంగా గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చైర్మన్ ఎండి. అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్ హాజరై జ్యోతి ప్రజ్యాలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెల్ ఫోన్లు పక్కనపెట్టి పుస్తకాలపై దృష్టి సాధించాలని తెలిపారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ఎలా ఎలక్ట్రానిక్ వస్తువులకు, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని కోరారు. నిధులు కేటాయించి జిల్లా పరిధిలోని గ్రంథాలయాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నృత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల తో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, మాజీ గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్, శెట్టి బాలయ్య తదితరులు పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ గారు, పోతంశెట్టి వెంకటేశ్వర్లు శ్రీ పింగల్ రెడ్డి గారు, శ్రీ బట్టు రామచంద్రయ్య గారు, బాలేశ్వర్ గారు, బీబీనగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీ సత్తి రెడ్డి గారు, వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ గారు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీ దర్గాయి హరిప్రసాద్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాల అలంకరణ తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల అయిలయ్య గారు మరియు భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రంథాలయాలను తమ నిధులతో అభివృద్ధి చేస్తామని వారంలో రెండు రోజులైనా సెల్ ఫోన్లు పక్కన పెట్టి పుస్తకాలు చదవాలని గ్రంథాలయాలను సందర్శించాలని తెలిపినారు. జిల్లా కలెక్టర్ గారు తమ సందేశంలో ఎలక్ట్రానిక్ వస్తువులకు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని జిల్లాలోని గ్రంథాలయాలను డిజిటలైజ్ చేయాలని సూచించినారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గారు మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పాటు శాఖ గ్రంథాలయాలు కూడా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. మిగత వారు తమ సందేశాన్ని వినిపించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి గారు గ్రంథాలయ నివేదిక చదివి వినిపించినారు. ఈ కార్యక్రమంలో అతిథులు వారం రోజులపాటు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేసినారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గారు పాఠకుల నుండి ఇద్దరిని ఉత్తమ పాఠకులుగా గుర్తించి బహుమతి ప్రధానం చేసినారు. చివరగా వందన సమర్పణ శ్రీ మధుసూదన్ రెడ్డి గారు గ్రంధపాలకులు చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని గ్రంథాలయ ఉద్యోగులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక ఉద్యమాలతోనే హక్కుల సాధన



*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 20, ప్రభాత వార్త :*

కార్మిక వర్గ ఉద్యమాలతోనే హక్కుల సాధన సాధ్యమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో పట్టణ మండల సిఐటియు మహాసభ ఇంటి తిరపయ్య, కుమారి ల అధ్యక్షతన నిర్వహించగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక వర్గం హక్కులని కాల రాస్తుందని ఉద్యమాలు పోరాటాలతో సాధించిన 44 చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కో డ్లు గా మార్చి కార్మికుల పొట్టలు కొట్టాలని ప్రయత్నం చేస్తుంద న్నారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తూ సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని విమర్శిం చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు. ఈఎస్ఐ హాస్పి టల్ లో త్వరలో పూర్తి చేయా లని అన్నారు ఈ ఎస్ ఐ పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు కార్మికుల సమస్యలపై చర్చించ డానికి ఈనెల 24,25 తేదీలలో జిల్లా కేంద్రంలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు అనంతరం పట్టణ మండల కన్వీనర్లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు ఈ మాసభ లో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకు లు నకిరేకంటి అంజయ్య ఉప్ప తల గోవిందు ములకలపల్లి శ్రీను, పిట్టల బాలు, దుర్గారావు, సైదులు వీర బాబు సైదులు, దేవకరణ శీను రమణ వెంకటే శ్వర్లు వీరమ్మ బండి గోపి షేక్. హసేన్ మియా, చలి కంటి శీను, కొప్పుల వీరారెడ్డి వెంకటేష్ నా యక్ ఎర్రయ్య పాల్గొన్నారు

# విలీన గ్రామాల కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చే వేతనం చెల్లించాలి

*నర్సంపేట నవంబర్ 20 ప్రభాతవార్త :*

నర్సంపేట పురపాలక సంఘం పరిధిలో విలీనం అయిన గ్రామాలలో పనిచేస్తున్న సిబ్బందికి నర్సంపేట పురపాలక సంఘంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చే వేతనం ఇవ్వాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువ రాజు అన్నారు. గురువారం తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బిఆర్టియు అనుబంధం సంఘం ఆధ్వర్యంలో కమిషనర్ భాస్కర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువ రాజు మాట్లాడుతూ పురపాలక సంఘంలో విలీనమైన 8 గ్రామాలు మహేశ్వరం, రాముల్ నాయక్ తండ, పర్ష నాయక్ తండ,



తండ, నాగూర్లపల్లి ,మాదన్నపేట, ముగ్ధంపురం ,రాజ పల్లె, ముతోజిపేట.. గ్రామాల నుండి 34 మంది సిబ్బంది కారోబార్లు, పంపు ఆపరేటర్లు, స్వీపర్లు తదితర విభాగాలలో పని చేస్తున్న కార్మికులను నర్సంపేట పురపాలక సంఘంలో విలీనం చేసుకొని పట్టణంలో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్నారు. అయినా వారికి గ్రామపంచాయతీలో పనిచేస్తున్నప్పుడు ఇచ్చే 9500 వేతనమే ఇస్తున్నారని కాంట్రాక్టు లేబర్ కు ఇచ్చే16600 ఇవ్వటం లేదని అన్నారు. కాంట్రాక్టు కార్మికులతో సమానంగా పనిచేసినప్పుడు వీరికి ఎందుకు సమాన వేతనం ఇవ్వరని ప్రశ్నించారు. దీనిపై యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సి డి ఎం ఏ కు మరియు జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులకు కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర నాయకులు గడ్డం సమ్మయ్య ,కార్మికులు పరశురాములు మహేందర్ శ్రీశైలం, శ్రీనివాస్, కృష్ణ ,యాకూబ్ ,రమేష్ వీరన్న, నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రూ 18,000 ఆర్థిక సహాయం



*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 20, ప్రభాత వార్త:*

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన హుజూర్ నగర్ పట్టణం తిలక్ నగర్ కాలనీకి చెందిన బైరం వెంకయ్యకు రూ 18 వేల ఆర్థిక సాయం ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు గురు వారం అందించారు. ఈ సందర్భంగా సొసైటీ నిర్వహకు డు సులువ శ్రీనివాస్ మాట్లాడు తూ ప్రైవేట్ టీచర్ గా పని చేసే వాడని అరుదైన వింత వ్యాధి ఐబిడి (ఇన్ఫ్లమేటరీ బోయల్ డిసీజ్) తో 15 సంవత్స రాలుగా బాధపడుతూ కుటుంబం ఆర్థికం గా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని సొసైటీ ద్వారా ఆర్థిక సాయం అందించా మన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రామిశెట్టి శ్రీని వాస్, చంద్రశేఖర్, లక్ష్మ ణ్, శివ శంకర్ పాల్గొన్నారు

# బాల బాలికలకల హక్కులకై అవగాహన

*నర్సంపేట నవంబర్20 ప్రభాతవార్త :*

బాల బాలికలకల హక్కులకై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నర్సంపేట పట్టణం లోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్ లో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ప్రతిభ స్వచ్ఛంధ సేవా సంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ (ప్రపంచ) బాలల హక్కుల దినోత్సవం 20 నవంబర్ సందర్భంగా బాలబాలికలకు బాలల హక్కుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల కరెస్పాండంట్/ప్రిన్సిపాల్ పాశికంటి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న షీ టీం ఎస్ఐ స్వాతి బాలలను ఉద్దేశించి మాట్లాడుచు బాలల హక్కులు సంపూర్ణం గా కాపాడబడినప్పుడే బాలలు స్వేచ్ఛ గా ఎదిగి అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తారని తెలియజేశారు. చదువు, స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణ లాంటి బాలల హక్కులను ఖచ్చితంగా అమలు చేయాలి. బాలల హక్కుల్ని కాల రాయకండి, బంగారు బాల్యాన్ని బలి చేయవద్దని కోరినారు. బాలల హక్కులకు ఏమాత్రం భంగం కలిగినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు పోలీస్ 100 టోల్ ఫ్రీ నంబర్స్ కి




ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి బాలల హక్కులను కాపాడుకోవచ్చునని ఆమె తెలిపారు. షీ టీం ఆడపిల్లలకు, మహిళలకు అందించే సేవలను కూడా వివరించారు. స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ లలను ఉద్దేశించి మాట్లాడుచు బాలల హక్కుల గురించి ప్రజల్లో చైతన్యం, అవగాహన కల్పించడం కోసం ఈరోజు కార్యక్రమ ఉద్దేశ్యం అని తెలిపారు. బాలల హక్కులే మానవ హక్కులని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని బాలల హక్కులు కాపాడబడినప్పుడే వారు సంపూర్ణంగా సమాజం లో ఎదుగుతారని తెలిపారు. బాలలు 1. జీవించే హక్కు 2. రక్షణ పొందే హక్కు 3. భాగస్వామ్యం (పాల్గొనే) హక్కు 4. అభివృద్ధి చెందే హక్కు అనే నాలుగు హక్కులను కలిగి ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, ప్రతిభ సంస్థ ఉపాధ్యక్షులు బోయిని వెంకటస్వామి, కన్స్యూమర్ ఫోరమ్ విజిలెన్స్ కమిటీ మెంబెర్ నాగేల్లి సారంగం గౌడ్, షీ టీం హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య, హోమ్ గార్డ్స్ రమేష్, కృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది నవిత, మీన, దామోదర్, బాలు మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లకు రాం..రాం..

*ఏన్కూరు, నవంబర్ 20, ప్రభాతవార్త*

:రాష్ట్రంలో జరగబోయే సర్పంచ్ ఎన్నికలపై బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి రగులు కుంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని..ప్రభుత్వం ఇవ్వా లనుకున్న..50 శాతం రిజర్వేషన్లు దాటవద్దు అనే నిబంధన ఉండడంతో..ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలలో బీసీలకు 42 శాతం పార్టీ పరంగా ఇస్తామని తెలియజేస్తూ..పాత రొటేషన్ రిజర్వేష న్ల ప్రకారమే ఎన్నికలను నిర్వహించేందుకు ముందుకు రావడం బీసీలలో తీవ్ర నిరుత్సా హం.. ఆవేదనకు దారితీస్తుంది. గతంలోనే హైకోర్టు..సుప్రీం కో ర్టుల తీర్పులు..ఓటర్ల సంఖ్య..జనాభా శాతం..రాజ్యాంగ పరిమితుల పేరుతో బీసీ రిజర్వేషన్లు తగ్గించగా ప్రస్తుత పరిస్థితి కూడా దానికి కొనసాగింపుగానే కనిపి స్తోంది. గ్రామీణ పాలనలో ముఖ్య పాత్ర పోషించే బీసీ వర్గాలు రాజకీయం లో పాల్గొనడం తగ్గిపోవడం. యువతలో ఉత్సా హం సడలిపోవడం గ్రామస్థాయి అభివృద్ధి వ్యవస్థ ను ప్రభావితం చేసే అంశంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. స్థానికంగా బలమైన సామాజిక వర్గాల మధ్య పోటీ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాబోయే ఎన్నికలలో పాత రి జర్వేషన్లు అమలు చేయడం వల్ల రాజకీయంగా ఎవరికి